

చంద్రబాబుతోపాటు వేదికపై ఆసీనులైన ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, నాయకులు, జనసేన నేతలు

- జనసంద్రమైన ఇంకొల్లు సభ
- జేజేలతో మార్మోగిన ప్రాంగణం
- తూటాల్లా పేలిన టీడీపీ అధినేత మాటలు
- సీఎం జగన్, వైసీపీ జిల్లా నేతలపై విసుర్లు
- నీ కుర్చీ మడతపెడతా.. అనడంతో భారీ స్పందన
- ఆసాంతం ఉత్సాహంగా సాగిన కార్యక్రమం
- ఎండను సైతం లెక్కచేయని మహిళలు
- భారీగా తరలిరావడంతో ప్రాంగణం కళకళ



చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కదిలొచ్చారు!

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాటలు తూటాల్లా పేలాయి. అధికార వైసీపీ నేతల అవినీతి బాగోతాలను ఎత్తిచూపుతూ ఆపార్టీ నాయకుల బండారాన్ని బయటపెట్టారు. అదేసమయంలో దీటుగా ఎదుర్కొన్న తెలుగుదేశం పార్టీ నాయకులను అభినందించారు. వైసీపీ కారణంగా సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు పడ్డ ఇబ్బందులను బాగా వివరించారు. సీఎం జగన్ నుంచి బాపట్ల లోక్‌సభ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకుల అరాచకాలు ఒక్కొక్కటి బయటపెడుతూ వారిపై ధ్వజమెత్తారు. దీంతో అశేషంగా తరలివచ్చిన ప్రజానీకం ఉప్పొంగే ఉత్సాహంతో కేరింతలు కొట్టింది. మా నాయకుడు చంద్రబాబుకు జేజేలంటూ నినదించింది. దీంతో ఇంకొల్లు సభ ఎక్కువ సేపు సభికుల హర్షధ్వానాలు, కేరింతలు, నినాదాలతో దద్దరిల్లిపోయింది.

చంద్రబాబుకు నీరా'జనం'

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇంకొల్లులో శనివారం జరిగిన రా..కదలిరా బహిరంగ సభ విజయవంతమైంది. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రసంగం సభకు హాజరైన జనాన్ని విపరీతంగా ఆకట్టుకుంది. సుమారు గంటకుపైగా మాట్లాడిన ఆయన లోక్‌సభ పరిధిలోని మంత్రి నాగార్జున, ఎంపీలు మోపిదేవి, సురేష్, ఎమ్మెల్యేలు కోన రఘుపతి, కరణం బలరాం, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తదితరులపై విరుచుకుపడ్డారు. వారి చర్యలకు అనుగుణంగా వారికి పేర్లు పెడుతూ చేసిన వ్యాఖ్యానాలకు ప్రజలు విశేషంగా స్పందించడంతో సభా ప్రాంగణం మార్మోగింది. తక్కువ వ్యవధిలో సభను ఏర్పాటు చేసినా, ఆపై ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినా భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. రమారమి లక్ష మంది వరకు హాజరయ్యారు. సభ కోసం వచ్చిన వారిలో ఎక్కువమంది ప్రాంగణానికి చేరలేకపోగా పోలీసుల ట్రాఫిక్ నిబంధనలు కూడా అందుకు కారణమయ్యాయి. దీంతో అనేక ప్రాంతాల నుంచి వాహనాలు సభా ప్రాంగణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఇంకొల్లులోనే ఆగిపోయాయి. సభ ముగిసే వరకు నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఆగిపోయిన వాహనాల్లో నుంచి దిగి పొలాల గుండా సభాప్రాంగణం వైపు జనం పరుగులు తీస్తూనే కనిపించారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభం కాగానే ఆయన శైలికి భిన్నంగా ఆవేశం, ఆగ్రహంతో ప్రసంగిస్తుం డటంతో సభికులు ఎండలోనూ ఉత్సాహంగా విన్నారు.

ఆమంచి ఇంటికి... కథ కంచికి..

బాపట్ల లోక్‌సభ పరిధిలోని ఆయా నియోజకవర్గాలలోని వైసీపీ నేతల ధనదాహపు పాలనా వ్యవహారాలను చంద్రబాబు విడమరిచి విమర్శించారు. తొలుత ఆయన పర్చూరులో ఓ బకాసురుడు చేసిన పాపాలను ఎత్తిచూపుతున్నానంటూ ఆయన పేరు చెప్పడం కూడా ఇష్టం లేదని వైసీపీ మాజీ ఇన్‌చార్జి ఆమంచిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'ఆ బకాసురుడు నియోజకవర్గంలో చేయని అవినీతి లేదు. టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టాడు. దొంగ ఓట్ల తొలగింపు పేరుతో మన ఓట్లను తీసేయించే ప్రయత్నం చేశాడు' అంటూ ఆమంచిపై తీవ్రంగా మండిపడ్డారు. అయితే ఆ దొంగపై హీరోలా మన ఎమ్మెల్యే ఏలూరి పోరాడారని కొనియాడారు. ఏలూరి పోరాటంతో అక్రమాలకు పాల్పడ్డ అధికారులు, పోలీసులు ఇంటికెళ్లారన్నారు. చివరికి ఆ సైకో కథ కంచికి చేరిందంటూ ప్రతి నాయకుడూ ఏలూరిలా పోరాటం చేయాలని సూచించారు. అలాగే పక్కనే ఉన్న గొట్టిపాటి వ్యాపారాలను దెబ్బతీశారని, పార్టీ మారమన్నా ఛీ పొమ్మన్నాడని, ఆయనను ఆర్థికంగా దెబ్బతీసినా ప్రజాక్షేత్రంలో గొట్టిపాటి రారాజయ్యారన్నారు. ఇక ఇక్కడున్న ఓ ఎంపీ అంటూ.. బాపట్ల ఎంపీ సురేష్‌ను ఉద్దేశించి చెరుకు తోటలు కాల్చడం తప్ప ఏమీ తెలియని దద్దమ్మని విమర్శించారు. అమరావతిలో రోడ్లకు వేసిన గ్రావెల్‌ను ఎత్తుకు పోవడం, పైరవీలు, దందాలతో డబ్బు సంపాదించటమే ఆయన పని అని ధ్వజమెత్తారు. వేమూరులో ఇసుక దందాతో వంద కోట్లు సంపాదించిన మంత్రిని సంతనూతలపాడు పంపారు. పనికిమాలిన చెత్తను డంపింగ్ యార్డులో వేస్తాం. జగన్ మాత్రం ఆ చెత్తను సంతనూతలపాడు పంపారు, అక్కడ చెత్త ఇక్కడ సెంటవుతుందా? అని ప్రశ్నించారు. పాపం ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు జగన్ మెప్పుకోసం అసెంబ్లీ సాక్షిగా మన ఎమ్మెల్యే స్వామిపై విరుచుకుపడ్డారు. కొట్టాడు.. స్వామి హీరో అయ్యాడు, ఎమ్మెల్యే సుధాకర్‌బాబు జీరో అయ్యాడన్నారు. బాపట్ల ఎమ్మెల్యే రఘుపతి దందాలు అంతా ఇంతా కాదన్నారు. ఇలాంటి వారందరికీ బుద్ధి చెప్పాలి. అందుకు మీరంతా ఈరోజు నుంచి ఎన్నికలు జరిగేవరకు ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సభికులకు విజ్ఞప్తిచేశారు.



ఇంకొల్లు సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు



సభకు హాజరైన అశేష ప్రజానీకం

ఇంకొల్లు కిటకిట

ఇంకొల్లుకు పడమరవైపు పావులూరు రోడ్డులో ఉన్న పొలంలో సభను ఏర్పాటు చేశారు. సభకు పొలం ఇచ్చిన వీరనారాయణను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అయితే ఇంకొల్లు మీదుగా సభాప్రాంగణానికి రావాల్సిన వాహనాలను సుదూరంగా పోలీసులు ఆపివేశారు. దీంతో సభాప్రాంగణానికి చాలామంది సకాలంలో చేరుకోలేకపోయారు. ఇంకొల్లులో అయితే పోలీసులు ఆపేసిన వాహనాలతో గ్రామంలోని రోడ్లన్నీ కిటకిటలాడాయి. సభాప్రాంగణంలోనూ మధ్యాహ్న సమయంలో ఎండ ఎక్కువగా ఉన్నా చంద్రబాబు ప్రసంగం పూర్తయ్యే వరకు జనం అలాగే వేచి ఉన్నారు. పర్చూరు నియోజకవర్గం నుంచి ఊరూవాడా కదలి వచ్చినట్లు కనిపించింది. ఆ తర్వాత అద్దంకి, సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాల నుంచి ఎక్కువగా వచ్చారు. బాపట్ల నియోజకవర్గం నుంచీ ప్రత్యేక వాహనాల్లో ప్రజలు వచ్చారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతోపాటు ఎమ్మెల్యేలు రవికుమార్, స్వామి, సత్యప్రసాద్, మాజీ మంత్రి ఆనంద్‌బాబు, ఇన్‌చార్జిలు విజయ్‌కుమార్, వర్మ, ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎరిక్షన్‌బాబు, సత్య, జనసేన నాయకులు రియాజ్, గరికిపాటి వెంకట్, ఆమంచి స్వాములు, బాపట్ల లోక్‌సభ నాయకుడు దగ్గుమళ్ల ప్రసాదరావు, తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొన్నారు.



సింగరాయకొండ నుంచి శానంపూడి వెళ్లే రోడ్డులో పడిన పెద్దగొయ్యి

రూ.32కోట్లు రద్దు చేసి.. రూ.2.38కోట్లు ఇచ్చారు!

ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు రోడ్ల మరమ్మతుల డ్రామా

- టీడీపీ హయాంలో 22 రహదారులకు నిధులు
- వైసీపీ వచ్చిన వెంటనే రివర్స్
- ఐదేళ్లుగా గోతులమయమైనా పట్టించుకోని వైనం
- ఇప్పుడు అరకొర మంజూరు
- త్వరలో కోడ్ రానున్న నేపథ్యంలో పనులపై ప్రజల అనుమానం

సింగరాయకొండ, ఫిబ్రవరి 17 : టీడీపీ ప్రభుత్వ హయాంలో కొండపి నియోజకవర్గంలోని 22 రోడ్ల అభివృద్ధికి రూ.32 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించే సమయానికి ఎన్నికలు వచ్చాయి. అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. ఐదేళ్లుగా రోడ్ల మరమ్మతులను పూర్తిగా విస్మరించింది. దీంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా ఎక్కడ చూసినా అధికభాగం రోడ్లపై గజానికో గుంత కనిపిస్తోంది. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా, ప్రయాణం నరకయాతనగా మారినా నూతన రోడ్ల నిర్మాణం అటుంచి కనీసం గుంతల్లో తట్టెడు మట్టి కూడా పోయలేదు. దీంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వీటి గురించి పలుసార్లు వైసీపీ నాయకులకు ప్రజలు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

గుంతలు పూడ్చడానికి నిధులు

సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందు ఇప్పుడు గుంతలను పూడ్చడానికి ప్రభుత్వం అరకొరగా నిధులు విడుదల చేసింది. నియోజకవర్గంలో 27 రోడ్ల మరమ్మతులకు రూ.2.38 కోట్లను ప్రకృతి విపత్తుల నిధి నుంచి మంజూరు చేసింది. అధికారులు పనులకు అంచనాలు తయారు చేసి, టెండర్లు ఆహ్వానించి వాటిని ఖరారు చేయడానికి సుమారు నెల రోజులు పట్టే అవకాశం ఉంది. ఈలోపు ఎన్నికల కోడ్ వస్తే పనులు ప్రారంభించడం సాధ్యపడదు. ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టడానికి ఈ తంతు నడుపుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో కందుకూరు రోడ్డు నుంచి పటికినేనివారిపాలెం వరకూ రహదారి నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరు చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడేళ్ల తరువాత కందుకూరు రోడ్డు నుంచి బాలయోగి నగర్ జంక్షన్ వరకూ కొద్దిదూరం మాత్రమే రోడ్డు వేసి చేతులెత్తేసింది. ఇప్పుడు ఆ రోడ్డు మరమ్మతులకు రూ.12 లక్షలు కేటాయించడం అభివృద్ధి పట్ల వైసీపీకి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తున్నదన్న విమర్శలు వస్తున్నాయి.

టీడీపీ హయాంలో ఇచ్చిన నిధులు రద్దు

కొండపి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చొరవ తీసుకొని ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద 22 రోడ్ల అభివృద్ధికి రూ.32 కోట్లను మంజూరు చేయించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులన్నింటినీ అర్ధంతరంగా రద్దు చేసింది. దీంతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం పూర్తిగా అటకెక్కింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతో అవి ఎంత వరకు జరుగుతాయన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

ఇతర జిల్లాల నుంచి ముగ్గురు రాక

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 17 : జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేయడంతోపాటు ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ముగ్గురిని ఇక్కడ నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. పీఎస్‌పీపీ ఆర్‌అండ్‌ఆర్ యూనిట్ కంభం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా డి.నాగజ్యోతిని, మార్కాపురం ఆర్‌అండ్‌ఆర్ ఎస్‌డీసీగా పోలూరు శ్రీలేఖను నియమించారు. సివిల్ సప్లయిస్ విజిలెన్స్-1 డిప్యూటీ కలెక్టర్‌గా ఎ.కుమార్ నియమితులయ్యారు. మార్కాపురం ఆర్‌అండ్‌ఆర్ ఎస్‌డీసీగా పనిచేస్తున్న రామసుబ్బయ్యను అన్నమయ్య జిల్లా కేఆర్‌సీసీ ఎస్‌డీసీగా, సివిల్ సప్లయిస్ విజిలెన్స్ ఎస్‌డీసీగా పనిచేస్తున్న రాజకుమారిని విజయవాడకు బదిలీ చేశారు. సివిల్ సప్లయిస్ డీఎంగా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన గ్లోరియాను చిత్తూరు జడ్పీ సీఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.



కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

- జిల్లావ్యాప్తంగా కొనసాగిన ఉద్యోగుల ఆందోళన
- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా
- సమస్యలు పరిష్కరించకపోతే సత్తాచూపుతామని హెచ్చరిక

ఉద్యమం తీవ్రతరం

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: ప్రభుత్వం ఇదే నిరంకుశ విధానాలను అవలంబిస్తే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సి వస్తుందని ఏపీ జేఏసీ నేతలు హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లావ్యాప్తంగా ఆందోళనలు కొనసాగించారు. ఏపీజేఏసీ పిలుపుమేరకు శనివారం తాలూకా కేంద్రాలతోపాటు ఒంగోలులో భారీ ధర్నాలు నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో జేఏసీ జిల్లా చైర్మన్ కూచిపూడి శరత్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగుల వైద్య సదుపాయం కోసం ప్రతినెలా జీతాల నుంచి చందా జమ చేస్తున్నా ఎటువంటి సేవలు అందని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి మంజేష్, శివకుమార్, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, షరీఫ్, ప్రసన్న, కిషోర్, సునీల్, రోజ్‌కుమార్, మాధవి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఒంగోలు పర్యటన వాయిదా

- ఈనెల 23న వచ్చే అవకాశం

ఒంగోలు (కలెక్టరేట్), ఫిబ్రవరి 17: సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒంగోలు పర్యటన వాయిదా పడినట్లు తెలిసింది. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్.అగ్రహారం, మల్లేశ్వరపురం, వెంగముక్కపాలెం, యరజర్లలో ఒంగోలు నగరంలోని పేదలకు ఇంటిపట్టాలు పంపిణీ చేసేందుకు సీఎం ఈనెల 20న వస్తున్నట్లు ముందుస్తుగా జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందింది. దీంతో అధికారులు యుద్ధప్రాతిపదికన లేఅవుట్, రోడ్ల పనులను ప్రారంభించారు. సుమారు 22 వేలమందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండటంతో ఆ పనులు ఈనెల 20వతేదీ నాటికి పూర్తయ్యే పరిస్థితి లేదు. దీంతో యంత్రాంగం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో ఈనెల 23వతేదీన తాత్కాలికంగా సీఎం పర్యటనను ఖరారు చేసినట్లు తెలిసింది. అప్పటికి పనులు పూర్తయితే సీఎం కార్యక్రమం ఉంటుంది. లేని పక్షంలో మరో రెండు రోజులు వాయిదా పడే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు సీఎం ఒంగోలు పర్యటన నేపథ్యంలో ఎన్.అగ్రహారం వద్ద బహిరంగసభ వేదికతోపాటు ఇతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు.



వైసీపీ ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయుడు (వృత్తంలో)

వైసీపీ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

తర్లుపాడు, ఫిబ్రవరి 17 : వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన అనంతరం తొలిసారిగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కాపురం వస్తున్న తరుణంలో ఆ పార్టీశ్రేణులు తర్లుపాడులో శనివారం ర్యాలీ నిర్వహించాయి. ఈ ప్రదర్శనలో కలుజువ్వలపాడు పంచాయతీలోని లక్ష్మక్కపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కశ్శెట్టి జగన్‌బాబు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ర్యాలీలకు దూరంగా ఉండాల్సిన ప్రభుత్వ ఉద్యోగి అందునా అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు వైసీపీ కార్యకర్తగా మారడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. ఆయన పాఠశాలకు సెలవు పెట్టి మరీ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకూడదనే ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు ఉపాధ్యాయులు బేఖాతర్ చేస్తున్నారని చెప్పడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తోంది.



వేసవికి ముందే గోవుల వలస

తినేందుకు మేత కరువై.. తాగేందుకు నీరు దొరక్క పాపం మూగజీవాలు వలసబాట పట్టాయి. ఈఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వేసవి మొదలు కాకుండానే కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయి. గ్రామాలను, కుటుంబాలను వదిలి వేసవి ప్రారంభంలోనే వలసబాట పట్టాల్సి వచ్చిందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగొండపాలెం, దోర్నాల ప్రాంతాలకు చెందిన కొందరు పశుపోషకులు ఆ ప్రాంతంలో మేత కరువై ఆవులను రహదారి వెంట తోలుకుంటూ గుంటూరు ప్రాంతానికి వలసబాట పట్టారు. తమ ప్రాంతంలో పశువులను పగలంతా పొలాల వెంట తోలినా మేత దొరక్క ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. దీంతో మేత, నీరు దొరికే ప్రాంతాలకు నాలుగు నెలలపాటు వలస వెళ్లి, అక్కడ మేపుకొని తిరిగి గ్రామాలకు వస్తామని తెలిపారు.

- దొనకొండ:



చీమకుర్తి నుంచి బయలుదేరిన నాయకులు



నాగులుప్పలపాడులో బీఎన్‌తో..



మద్దిపాడు నుంచి వెళుతున్న జయంత్‌బాబు, నాయకులు

బాబు సభకు భారీగా తరలిన శ్రేణులు

ఎస్‌ఎన్‌పాడు సెగ్మెంట్ నుంచి కదలిక

పెద్ద సంఖ్యలో పయనమైన మహిళలు

ఒంగోలు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇంకొల్లులో శనివారం నిర్వహించిన రా కదిలిరా.. సభకు సంతనూతలపాడు నియోజకవర్గం నలుమూలల నుంచి నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలిపోయారు. అక్కడి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, చీమకుర్తి నగర పంచాయతీ నుంచి గ్రామాలు, వార్డుల వారీ పార్టీ శ్రేణులు కదిలేలా దృష్టి సారించారు. పెద్ద సంఖ్యలో ప్రైవేటు బస్సులు, తుఫాన్ వాహనాలను ఏర్పాటు చేశారు. మరో వైపు కొన్ని గ్రామాల నుంచి స్థానిక టీడీపీ శ్రేణులు వాహనాలు ఏర్పాటు చేసుకోగా, పెద్ద సంఖ్యలో బైక్‌లు, సొంతకార్లలోనూ ఇంకొల్లు సభకు కదిలారు. ఆయా మండలాల్లోని ముఖ్యనేతలు పార్టీ శ్రేణులను సమీకరించడంలో ప్రత్యేక కృషి చేయ



నాగులుప్పలపాడులో మహిళా నాయకులతో విజయ్‌కుమార్

డంతో భారీగా జనం తరలారు. కాగా నాగుప్పలపాడు సమీపంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వస్తున్న పార్టీ శ్రేణులకు బీఎన్ నేతృత్వంలో భోజనాలు ఏర్పాటు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులతో సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు, ప్రత్యేకించి మహిళలు బీఎన్‌తో ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. భోజనాలు అనంతరం వాహనాల్లో అంతా ఒకేసారి ఇంకొల్లులో జరిగిన చంద్రబాబు సభకు తరలివెళ్ళారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్) : ఇంకొల్లులో జరిగిన రా కదిలిరా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తరలివచ్చిన నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను, మహిళలను ఇన్‌చార్జి బీఎన్.విజయకుమార్ నాగులుప్పలపాడులో భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి భారీగా శ్రేణులు కదిలి రావటం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభకు శనివారం చీమకుర్తి నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, గొట్టిపాటి రాఘవరావు, ఉన్నం సుబ్బారావు, రావిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: ఇంకొల్లులో శనివారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరైన రా..కదలి రా సభకు మండలం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్.విజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు ఆధ్వర్యంలో 15 బస్సులు, వంద కార్లలో గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్ వద్ద నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా సభకు వెళ్లారు. ఈ సందర్భగా బీఎన్ మాట్లాడుతూ చంద్రబాబు సభకు అంచనాలకు మించి ప్రజలు వచ్చారని, ఇచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తాం : ఎమ్మెల్యే బాలినేని



సచివాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17 : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నివేశన స్థలంతోపాటు ఇంటిని కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని సచివాలయాల్లో జరుగుతున్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారికి పట్టాతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలన్న ధృక్పథంతో ఉన్నట్లు తెలిపారు. ఎంతమంది ఎన్ని అడ్డంకులు సృష్టించిన దేవుడి దయతో అన్నింటిని అధిగమించి అర్హులైన లబ్ధిదారులకు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేస్తున్నామని తెలిపారు. నాలుగైదు రోజుల్లో ముఖ్యమంత్రి చేతులమీదుగా అందరికీ పట్టాలు అందజేస్తామన్నారు. పేదల విషయంలో నీచ రాజకీయాలు చేస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఆయా సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఉద్యోగులకు సూచించారు. కాగా ఒంగోలు నగర వైసీపీ అధ్యక్షుడుగా నియమితులైన కటారి శంకర్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు సువర్ణతో పాటు వివిధ విభాగాల అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు బాలినేనిని కలిసి సత్కరించారు.

బాలినేని మాటలను..

నమ్మే స్థితిలో ప్రజలు లేరు!

గెలుపు గుర్రాలకే జనసేన టికెట్లు ● జిల్లా అధ్యక్షుడు రియాజ్



నాగేంద్రయాదవ్‌ను సత్కరిస్తున్న రియాజ్, సాయిబాబు

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ పేర్కొన్నారు. ఇప్పుడు 25వేల మందికి పట్టాలు పంపిణీ చేస్తామని హడావుడి చేస్తున్నారని, అందువల్ల వచ్చే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో శనివారం జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్‌గా నియమితులైన జడా బాలనాగేంద్రయాదవ్ ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రియాజ్ మాట్లాడుతూ అర్హులైన పేదలకే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాల పంపిణీ పారదర్శకంగా లేకుంటే జనసేన, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేయిస్తామని స్పష్టం చేశారు. పొత్తులో భాగంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే సీట్లను ఇంకా ప్రకటించలేదన్నారు. అధినేత ఏది చెపితే అదే ఫైనల్ అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే సీట్లు వస్తాయన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 అసెంబ్లీ సీట్లలో జనసేన, టీడీపీ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని కోరారు. అనంతరం బాలనాగేంద్రంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సుంకర సాయిబాబు, చిట్టెం ప్రసాద్, కందుకూరి బాబు, మనోజ్, మునగా రమేష్, నాగిశెట్టి బ్రహ్మయ్య, బొందిల శ్రీదేవి, పిల్లి రాజేష్, చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్, పల్ల ప్రమీల, కందుకూరి వాసు, అయినాబత్తిన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువురు దొంగలు అరెస్టు

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి17: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురుని అరెస్టు చేసి ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు తెలిపారు. శనివారం ఒంగోలులోని రైల్వే పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరాయకొండకు చెందిన బాల్చూరి శివ, నెల్లూరు జిల్లాకు చెందిన బాలుడు చిన్న వయస్సు నుంచి మద్యానికి బానిసై రైళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో చీరాల రైల్వే ఎస్సై కొండయ్య నేతృత్వంలో సిబ్బంది ఇరువురు దొంగలను పట్టుకుని కోర్టుకు హాజరుపరిచామని తెలిపారు.

మద్యం స్వాధీనం : పరిమితికి మించి మద్యం అక్రమంగా రవాణా చేస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగిని అరెస్టు చేసినట్లు రైల్వే సీఐ శ్రీకాంత్‌బాబు తెలిపారు. శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా రాజమండ్రికి చెందిన కంచర్ల విజయానంద్ వద్ద 13 ఫుల్ బాటిళ్ల మద్యం దొరికింది. దీంతో అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

● జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి17: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కంకణబద్దులు కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనగా ఎంపిక చేసిన మండల అధ్యక్షులకు ఆయన నియామకపత్రాలను అందజేశారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. మండలంలోని గ్రామ, బూత్ కమిటీలను ఈ నెలాఖరిలోపు పూర్తిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి శ్రీపతి సతీష్, నాయకులు ఉద్దండి మల్లిఖార్జునరావు, మన్నం ప్రసన్నరాజు, మిట్ట సంజీవ్‌రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు బదిలీలు అపోహ : కృష్ణారెడ్డి

నాగులుప్పలపాడు(ఒంగోలురూరల్), ఫిబ్రవరి17: నాగులుప్పలపాడు మండలంలో ఎలాంటి బలవంతపు వత్తిడి బదిలీలు జరగలేదని వైసీపీ నాయకుడు నలమలపు కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మండలస్థాయి అధికారులను ఉన్నతాధికారులు బదిలీ చేశారే తప్పా ఇందులో ఎవరి ప్రమేయం లేదన్నారు. అదేవిధంగా ఈదుమూడి, ఎం.ముప్పాళ్ల, ఒమ్మెవరం పంచాయతీ కార్యదర్శి బెహరస్ ప్రవర్తనపై కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటంతో ఆయన ఆదేశాలతో బదిలీ చేశారన్నారు. వెలుగు ఏపీఎం రవికుమార్ మట్టిగుంటలో వెలుగు యానిమేటర్‌ను మార్పు చేయటంతో గ్రామస్తులు వారంరోజులు వెలుగు కార్యాలయం వద్ద వంద మందితో ధర్నా చేశారని, ఒమ్మెవరంలో రూ.35లక్షల గోల్‌మాల్ జరగడంతో డ్వాక్రాగ్రూపు మహిళలు పోలీసులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దీంతో డీఆర్‌డీఏ పీడీ కలెక్టర్ ఆదేశాలత ఏపీఎంను బదిలీ చేశారని, ఇందులో మంత్రి మేరుగ నాగార్జునకు, మండల నాయకులకు ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు.

10వేల మందికి భోజనం !

నాగులుప్పలపాడు మండల టీడీపీ నాయకుల సహకారం

అభినందించిన శ్రేణులు

నాగులుప్పలపాడు (ఒంగోలురూరల్), ఫిబ్రవరి 17: ఇంకొల్లులో జరిగిన చంద్రబాబునాయుడు బహిరంగ సభలో వెళ్లే టీడీపీ శ్రేణులకు శనివారం నాగులుప్పలపాడులో సుమారు 10వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం స్థానిక మండల టీడీపీ నాయకులు సహకారం అందించారు. సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు నాగులుప్పలపాడు నుంచి ఇంకొల్లు పోవు రోడ్డులో మండల పార్టీ నాయకులు గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మీప్రసాద్ టెంట్లు వేసి భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 5గంటలవరకు శ్రేణులకు భోజనాలు అందిస్తూనే ఉన్నారు. కాగా వారి సేవలను నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

అవీ..ఇవీ..

బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 17: 2021-2022 సంవత్సరంలో విడుదల చేసిన దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెరిట్ జాబితాను ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూపు 4, క్లాస్ 4 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో తుది మెరిట్ జాబితాను ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. మెరిట్ జాబితాపై ఉన్న సందేహాలు నివృత్తి చేసుకునేందుకు 08592-281310 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని ఆమె కోరారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా రవితేజయాదవ్

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 17: జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా జి.రవితేజయాదవ్‌ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి ప్రధాన కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా రవితేజయాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజెస్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో జాబ్‌మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పట్టాల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన జేసీ

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: ఒంగోలు నగరంలోని వార్డు సచివాలయాల్లో జరుగుతున్న పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పరిశీలించారు. నగరంలోని పలు సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఆయన తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. లబ్ధిదారుల పట్టాలకు సకాలంలో రిజిస్ట్రేషన్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులను ఆదేశించారు.

అథ్లెటిక్స్‌లో హెడ్ కానిస్టేబుల్ ప్రతిభ

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి17: జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన హెడ్‌కానిస్టేబుల్ విజయభాస్కర్‌ను ఎస్పీ పరమేశ్వరరెడ్డి శనివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో అభినందిచారు. ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్రం తరఫున 50-54 వయస్సు గ్రూప్‌లో విజయభాస్కర్ లాంగ్‌జంప్‌లో సిల్వర్, ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకాలు సాధించారు. అలాగే మే నెలలో అస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌ను ఎస్పీ అభినందించిచారు.

పేస్‌లో ముగిసిన సెమినార్

ఒంగోలు(విద్య), ఫిబ్ర వరి 17 : ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్స్ చాప్టర్ ఆవిష్కరణ సెమినార్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషనివెర్నింగ్ విభాగాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ఐటీ రంగంలో డేటా సైన్స్‌కు అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణులు రంగాచారి అచ్యుతరామన్ డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటరింగ్ ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, డీన్ వీరాంజనేయులు, కె.రూప అక్కేష్, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్కూలు ప్లస్ టీచర్ల ఇంక్రిమెంట్‌పై స్పష్టత

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 17: పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు హైస్కూలు ప్లస్ (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు) లో పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు ఉపాధ్యాయులకు ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలంటూ జిల్లా ఖజానాశాఖాధికారులను ఆ శాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఇంక్రిమెంట్‌కు అన్ని అలవెన్స్‌లు వర్తిస్తాయి. దీనిని ఉపాధ్యాయుల బేసిక్ పేలో కలపవద్దని సూచించారు. హైస్కూలు ప్లస్ ఫర్ గర్ల్స్‌లో పనిచేసేవారికి మాత్రమే ఈ ఇంక్రిమెంట్ వర్తిస్తుంది. ఈ ఉపాధ్యాయులు తిరిగి తమ మాతృ పాఠశాలలకు రివర్స్ అయినా బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లినా ఇంక్రిమెంట్ కోల్పోతారని ఉత్తర్వులో స్పష్టం చేశారు.

ఆర్థిక సహాయం అందజేత

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 17: సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మప్రేమ ఫౌండేషన్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఉన్న అమ్మప్రేమ ఫౌండేషన్ నడుపుతున్న అలివేలు అనారోగ్యంతో మంచంపట్టి సంస్థను నడపలేని పరిస్థితికి చేరుకుంది. దీంతో ఆకలితో ఇబ్బందులు పడుతున్న 25మంది పిల్లల వివరాలు తెలుసుకున్న సూర్యశ్రీ ట్రస్టు సెక్రటరీ సర్దార్‌బాషా రూ.31వేల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌కు వెళ్ళి అందజేశారు. ఆశ్రమానికి బాడుగ, నిత్యావసర వస్తువులకు ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగులకు నోటీసులు

ఒంగోలు (క్రైం), ఫిబ్రవరి17: సీపీఎస్ ఉద్యోగులు మరోసారి రోడ్డు ఎక్కేందుకు సిద్ధంకావడంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం చలో విజయవాడ కార్యక్రమం తలపెట్టారు. దీంతో జిల్లా నుంచి సీపీఎస్ ఉద్యోగులు విజయవాడ వెళ్లకుండా ముందస్తుగా నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ మేరకు 100 మందికి పైగా సదరు ఉద్యోగులను పోలీసులు గుర్తించారు. శనివారం రాత్రికి సుమారు 50మందకి పైగా ఉద్యోగులకు నోటీసులు ఇచ్చారు. ఎవరూ విజయవాడ వెళ్లవద్దంటూ నోటీసులలో పేర్కొని నిఘాను ఏర్పాటు చేశారు.

'పొన్నూరు'కు అరుదైన గౌరవం

ఒంగోలు(కల్చరల్), ఫిబ్రవరి 17: తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన రథసప్తమి వేడుకలలో ఒంగోలుకు చెందిన ప్రముఖ అధ్యాత్మిక ఉపన్యాసకులు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకటశ్రీనివాసులుకు అరుదైన గౌరవం దక్కింది. రథసప్తమి సందర్భంగా ఒకే రోజు నిర్వహించే ఏడు వాహనసేవలలో మూడు వాహన సేవ లకు పొన్నూరు వ్యాఖ్యాన్ని అందించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానంలో ఉదయం హంసవాహన సేవకు, తిరుమల కొండపై జరిగిన కల్పవృక్ష వాహన సేవకు, రాత్రి చంద్రప్రభ వాహన సేవకు శ్రీనివాసులు వ్యాఖ్యానాన్ని అందించారు. జిల్లా ఖ్యాతిని ఇమడింపజేసిన పొన్నూరును జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి యత్తపు కొండారెడ్డి, కోశాధికారి కేవీ.రమణారెడ్డి, అన్నమయ్య సంగీత సంస్థ అధ్యక్షుడు ఐ.మురళీకృష్ణ, ఎర్రన సాహితీ సంస్థ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్‌జాన్ తదితరులు అభినందించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడికి అభినందన



అభిరామ్‌తో హెచ్‌ఎం బ్రహ్మయ్య, పీడీ అజీరబేగం

ఒంగోలు(రూరల్), ఫిబ్రవరి17: ఒంగోలు నగరం త్రోవగుంట హైస్కూల్ ఏడో తరగతి చదువుతున్న కోటపూరి అభిరామ్ ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో ఇటీవల చత్తీస్‌ఘడ్ రాష్ట్రం కుర్బాలో జరిగిన జాతీయస్థాయి సాఫ్టబాల్ పోటీల్లో సత్తా చాటారు. రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం వహించగా జాతీయస్థాయిలో ఆంధ్రా జట్టు నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక హైస్కూలులో అభిరామ్‌ను హెచ్‌ఎం చల్లా బ్రహ్మయ్య, పీడీ అజీరబేగమ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఓపీఎస్ కోసం పోస్టుకార్డు ఉద్యమం

చీమకుర్తి, ఫిబ్రవరి17: ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరణ కోసం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం చీమకుర్తిలో యూటీఎఫ్ నాయకులు పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో చల్లా శ్రీనివాసరావు, అక్బర్, నల్లూరి వెం కటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీసెల్ నగర అధ్యక్షుడిగా శ్రీనివాసులు

ఒంగోలు(రూరల్), ఫిబ్రవరి17: ఒంగోలు నగర వైసీపీ బీసీసెల్ అధ్యక్షుడిగా సుతారం శ్రీనివాసులు శనివారం నియమితులయ్యారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

22న నెల్లూరులో బీజేపీ సభ

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: వైసీపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 22వతేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగే ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల క్లస్టర్ స్థాయి సభకు శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్యయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరులో జరిగే సభకు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 24ననుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతివిధానాలపై ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న వలంటీర్లు జగన్ సైన్యం ఎలా అవుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు మోజేష్, తానికొండ సురేష్, దామోదర్, సీతారామయ్య, విజయరావు, సత్యవతి, ధనిశెట్టి రాము, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, భగత్, వినోద్, శ్రీనివాసరావు, కాటా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గుంటుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

జగన్ సభల కోసమేనా ఆర్టీసీ బస్సులు

- వైసీపీ అరాచకాలకు త్వరలో ముగింపు
- ఎమ్మెల్యే రవికుమార్

బల్లికురవ, ఫిబ్రవరి 17: సీఎం జగన్ పర్యటనలు ఎక్కడఉన్నా ఆర్టీసీ బస్సులను అక్కడికి తీసుకెళ్లడం దారుణమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. దీంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలోని గుంటుపల్లి గ్రామంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం వలంటీర్ల సమావేశానికి బస్సులు రద్దు చేశారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో జరిగే జగన్ సభ కోసం ఉన్న బస్సులను అక్కడికి పంపుతున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు ఉన్నది ప్రజల కోసమా, జగన్ కోసమా అనేది అర్థం కావటం లేదన్నారు. అదేమంటే పెత్తందార్లు, పేదలు అని జగన్ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. గ్రామాలలోని నిరుపేదలు పట్టణ ప్రాంతాలకు వైద్యం కోసం గాని, వారి పిల్లల చదువుల కోసం గాని వెళ్లాలంటే బస్సులు లేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ఇవేమి కనిపించని వైసీపీ ప్రభుత్వం పేదలను తీవ్రంగా మోసం చేస్తుందన్నారు.

అద్దంకి నియోజకవర్గంలో పల్లె వెలుగు బస్సులను తరచూ రద్దు చేస్తున్నారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో ముగింపు పలుకుతారని అన్నారు. ఇప్పటికే ప్రజలు సార్వత్రిక ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. గ్రామాలలో టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం బెదిరింపులకు దిగుతుందన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనాలను చూసి వైసీపీలో వణుకు మెదలైందన్నారు. సమావేశంలో మండల పార్టీ నేతలు మలినేని గోవిందరావు, మండలపు సుధాకర్, పుచ్చకాయల సుబ్బరామయ్య, మాలపాటి పోతురాజు, దూళిపాళ్ల పూర్ణయ్య, ఆదిశేషయ్య, పున్నారావు, పుచ్చకాయల వెంకట్రావు, బండారు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అద్దంకి తాలుకా సభ్యులు, వివిధ శాఖ ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 17: రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, సమస్యలను పరిచ్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎన్జీవో నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శనివారం ఎన్జీవో అద్దంకి తాలూకా అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఎన్జీవో కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించా రు. తహసీల్దార్ షేక్ బహబూబ్ సుభానికి వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో సంఘ నాయకులు జి.కిరణ్‌కుమార్, తాళ్ళూరి రమేష్‌బాబు, ఏడుకొం డలు, ఆర్.అమర్‌నాథ్, రమణరావు, వందనం బాబు, రవికుమార్, అర్జునరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు

ఇంకొల్లు, ఫిబ్రవరి 17: అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో అన్నివర్గాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శనివారం ఇంకొల్లులో జరిగిన రా కదిలి రా సభలో ఆయన మాట్లాడారు. రైతాంగానికి సరైన సమయంలో సాగునీరు అందించకపోవడంతో ఈప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత ప్రభుత్వంలో తక్కువ నీరు ఉన్నా పంటలు పండించేలా చేసిన ఘనత చంద్రబాబుదని గుర్తుచేశారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవని, ఉద్యోగాలు చేసే ఉద్యోగులకు 1వ తేదీన జాతాలు లేవని అన్నారు. మద్య నిషేధమని ప్రగల్బాలు పలికి జేబ్లాండ్లతో సామాన్యుల జీవితాలతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలుగుజాతి గుర్తింపునకు నిర్విరామంగా కృషిచేసే వ్యక్తి చంద్రబాబునాయుడని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అరాచక పాలనతో తప్పుడు కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. ఎన్ని అడ్డంకులు పెట్టినా సభకు వేలాది మంది తరలివచ్చి సంఘీభావం తెలపడం అభినందనీయమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మీప్రాంతంలో ఏమి అభివృద్ధి జరిగిందో, వైసీపీ పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. యువత భవిష్యతును తీర్చిదిద్దే సత్తా ఉన్నా నాయకులు చంద్రబాబు అని ఏలూరి పేర్కొన్నారు.

సత్తా ఉన్న నాయకుడు ఏలూరి

సత్తా ఉన్న నాయకుడు ఏలూరి సాంబశివరావు అని చంద్రబాబు ప్రశంసించారు. ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడుతూ చీరాలలో చీ అన్న ఓ వైసీపీ నాయకుడు పర్చూరు నియోజకవర్గంలో కబ్జాలు, అక్రమకేసులు, ఫాం 7తో 14 వేల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నించిన దొంగపై పోరాడి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ముగ్గురు పోలీసులను సస్పెండు చేయించిన ఏలూరి సత్తా కలిగిన నాయకుడని ప్రశంసించారు. పర్చూరు ప్రాంత ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇంకొల్లులో ఆటోనగర్ ఏర్పాటుచేసి ముస్లింలకు అండగా ఉంటామన్నారు. పర్చూరులో పేదలకు 2 సెంట్లు చొ ప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామన్నారు. నియో జకవర్గంలో గ్రానైట్ యజమానులు ఎదుర్కొంటున్న న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి కృషి చే స్తామన్నారు. పంట కాల్వలను ఆధునీకరించి సాగు నీరందిస్తామని చెప్పారు. గోదావరి నీళ్ల సాగర్ కుడికాల్వకు తీసుకొచ్చి పం టలకు నీళ్లు అందించే బాధ్యత నాది అని చెప్పారు. నన్ను నమ్మండి.. మీ భవిష్యత్తులో వెలుగు నింపుతానని చంద్రబాబు పేర్కొన్నారు. సభలో ఎమ్మె ల్యేలు గొట్టిపాటి రవికుమార్, స్వామి, సత్యప్రసాద్, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, నక్కా ఆనందబాబు, టీడీపీ క నిగిరి, బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ లు ఉగ్ర నరసింహారెడ్డి, నరేంద్రవర్మ, ఉండవల్లి శ్రీదేవి, జనార్దన్, జనసేన నాయకులు రియాజ్, విజయకుమార్ పాల్గొన్నారు.





ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు, చంద్రబాబుతో ముచ్చటిస్తున్న ఏలూరి



చంద్రబాబు సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

మార్టూరు, ఫిబ్రవరి 17: ఇంకొల్లులో శనివారం జరిగిన రా కదలిరా చంద్రబాబు సభకు మార్టూరు, యద్దనపూడి మండలాలనుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్ర జానీకం భారీగా తరలివెళ్లారు. ముఖ్యంగా మహిళలు భారీగా వెళ్లారు. మార్టూరు లోని విద్యానగర్, తూర్పు బజారు, చౌదరి నగర్, కాకతీయ నగర్, తదితర కాలనీల నుంచి మహిళలు సొంతంగా వాహనాలలో తరలివెళ్లారు. ద్రోణాదుల గ్రామం నుం చి మూడు ట్రాక్టర్లలో మహిళలు సభకు వెళ్లారు. ఇతర గ్రామాలనుంచి కూడా కార్య కర్తలు వాహనాలలో తరలి వెళ్లారు. కొన్ని గ్రామాల నుంచి ఆటోలలో కార్యకర్తలు మధ్యాహ్నం 3 గంటలకు తరలివెళ్లారు. ద్విచక్రవాహనాలపై యువకులు, పార్టీ కా ర్యకర్తలు భారీగా చంద్రబాబు సభకు వెళ్లారు. టీడీపీ నాయకులు తాటి నాగేశ్వర రావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, కోటపాటి సురేష్, కామేపల్లి హరిబాబు, కమ్మ శివనాగేశ్వరరావు, షేక్ ఫరూక్, మిన్నెకంటి రవి కుమార్, అడుసుమల్లి వెంకటశ్రీని వాసరావు, శానంపూడి చిరంజీవి, శివరాత్రి శ్రీను, మహిళా నాయకురాలు ఉప్పుటూ రు రమాదేవి తదితరులు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

యద్దనపూడి మండలం నుంచి భారీగా వాహనాలలో నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు సభకు తరలివెళ్లారు. నాయకులు నల్లపనేని రంగయ్యచౌదరి, రావిపాటి సీతయ్య, బోయపాటి సాంబయ్య, గుదే తారకరామారావు, కోయ సతీష్, కొరటాల వంశీ తదితరుల పర్యవేక్షణలో ఆయా గ్రామాల నుంచి కార్యకర్తలు వాహనాలలో తరలి వెళ్లారు. యద్దనపూడిలో పార్టీ కార్యాయం వద్ద నుంచి 70 మంది యువకులు బైక్‌లతో ర్యాలీగా చంద్రబాబు సభకు తరలి వెళ్లారు. కనపర్తి నాగేశ్వరరావు, సూరిశె ట్టి వాసు, షేక్ బాజి, సూరిశెట్టి సతీష్, జంపని వీరయ్య, టి.కొండలరాయుడు తదితరుల ఆధ్వర్యంలో కారకర్తలు తరలివెళ్లారు.



మార్టూరులో పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరిన పార్టీ కార్యకర్తలు

27 రోడ్ల మరమ్మతులకు రూ.2.38కోట్లు మంజూరు

కొండపి, ఫిబ్రవరి 17 : నియోజకవర్గంలోని 27 రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం రూ.2.38 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర మంత్రి, వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇవి పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ మరో నెల రోజుల్లో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు టెండర్లు పిలిచినా లేదా నామినేటెడ్ పద్ధతిపై అప్పగించినా కాంట్రాక్టర్లు పనులు చేస్తారా? అన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

టంగుటూరు మండలంలో..

టంగుటూరు : మండలంలోని పలు తారురోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు మంత్రి సురేష్ తెలిపారు. పెళ్లూరు-వాసేపల్లిపాడు రోడ్డుకు రూ.25 లక్షలు, టంగుటూరు-తాళ్లపాలెం రోడ్డుకు రూ.20లక్షలు, టంగుటూరు-పాకల రోడ్డుకు రూ.5లక్షలు, కొణిజేడు-పొందూరు రోడ్డుకు రూ.5లక్షలు, టంగుటూరు-మడనూరు రోడ్డుకు రూ.5లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.

ఎనిమిది మద్యం బాటిళ్లు పట్టివేత

టంగుటూరు, ఫిబ్రవరి 17 : టంగుటూరు బస్టాండ్ పరిసరాల్లో ఒక వ్యక్తి నుంచి 8 మద్యం క్వార్టర్ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జయవరానికి చెందిన చిక్కాల రజనీకాంత్ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. పోలీసులు అతన్ని పట్టుకోగా అతని వద్ద 8 క్వార్టర్ మద్యం బాటిళ్లు దొరికాయి. వాటితోపాటు రజనీకాంత్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతను రోజూ మద్యం కొనుగోలు చేసి ఇలాగే అమ్ముతుంటాడని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోసగించిన జగన్‌రెడ్డిని గద్దె దింపుదాం

ఏపీ ఉద్యోగ జేఏసీ నాయకుల ధర్నా

కనిగిరి, ఫిబ్రవరి 17 : 2019 ఎన్నికలకు ముందు కల్లబొల్లి హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుదామని ఏపీ ఉద్యోగ సంఘ తా లూకా అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాత పీఆర్‌సీని అమలు చేస్తామని మాట తప్పారన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన 30 శాతం ఐఆర్‌ను మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఓపీఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదనపు క్వాంటమ్ పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించాలని డీఏ, పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న వివిధ శాఖల్లోని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు మీ గడ వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన మెడికల్ బిల్లులను చె ల్లించకుండా కాలయాపన చేయడంపై మండిపడ్డారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి మానసిక ఒత్తిడికి కారణమైన జగన్‌రెడ్డిని గద్దె దించాలన్నారు. ఎన్నికలకు ముం దు ఊకదంపుడు వాగ్దానాలు గుప్పించి వాటిన అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు ఆరోగ్యరీత్యా ఇబ్బందులు వస్తే ఏ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎ స్‌ను పరిగణనలోకి తీసుకోవటం లేదన్నారు. దీంతో ఉద్యోగులు పలు ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. మాటతప్ప ను, మడమ తిప్పనని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి జగన్ ఇప్పుడు మాట తప్పి మడమతప్పారని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిమాండ్‌లతో కూ డిన వినతిపత్రాన్ని ఆర్డీవో ఏవోకు అందచేశా రు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకుల తు మ్మా వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, నాయబ్‌రసూల్, మాలకొండడయ్య, ఏపీటీఎఫ్ నాయకు లు రహ్మత్‌బాషా, ఖాదర్‌బాషా, హజరత్‌ఆలీ, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, వ్యవసాయశాఖ అధికారులు రషీద్, నరసింహారావు, హె ల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు నాగమల్లేశ్వరరెడ్డి, అంకమరాజు, రాంప్రసాద్, సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది ఎంపీఎస్ పార్వతి ఐసీడీఎస్, తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.కాగా చలో విజయవాడకు వెళ్లకుండా స ర్కిల్ పరిధి లోని 10 మందికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు.

సీపీఎస్ ఉద్యోగులకు నోటీసులు

పీసీపల్లి, ఫిబ్రవరి 17 : సీపీఎస్ ఉద్యోగులపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేస్తూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని కోరితే ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీనిపై సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఈనెల 18న ఓపీఎస్ పేరుతో సభ ని ర్వహించేందుకు చలోవిజయవాడకు పిలుపునిచ్చింది. ఉద్యోగులు సభలో పాల్గొనేందుకు విజయవాడ వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. శుక్ర, శని వారాల్లో పాఠశాలల వద్దకు వెళ్లిన పోలీసులు అ క్కడ ఉపాధ్యాయులకు నోటీసులు ఇ చ్చారు. 149 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమానికి వెళ్లవద్దని, అక్కడికి వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొనవద్దని, పోలీసులు ఇచ్చిన నోటీసులను అతిక్రమించి అక్కడ ఏదైనా అసాంఘీక సంఘటనలో పాల్గొని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ నోటీసులో పేర్కొన్న పోలీసులు ఉద్యోగులను బైండోవర్ చేసుకున్నారు.



కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద దర్నా చేస్తున్న ఉద్యోగులు

ప్రతి పథకం పేదోడి కోసమే..

టీడీపీ సూపర్‌సిక్స్‌పై నేతల ఇంటింటి ప్రచారం

కనిగిరి, ఫిబ్రవరి 17: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి పేదా లబ్ధి పొందేలా మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను పొందుపరిచారని టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని 13 వార్డులో టీడీపీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు పాలనలో ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే అంతకుమించిన సంక్షేమ పథకాలను పేదల బతుల్లో ధైర్యం, ఆర్థిక భరోసా కల్పించనున్నారని నాయకులు ప్రజల కు వివరించారు. టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు గుడిపాటి ఖాదర్ మాట్లాడు తూ టీడీపీతోనే మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. అందుకే సూపర్‌సి క్స్ పథకాల్లో మహిళలకే అధిక ప్రాధాన్యతను చంద్రబాబు ఇచ్చారన్నారు. ప్రతి ఇం ట్లో చదువుకుంటున్న వారికి ఏడాదికి రూ.15వేలు, ఇల్లు లేని వారికి 2 సెంట్ల స్థ లం, ప్రతి మహిళకు ఏడాదికి రూ.15వేలు అందజేస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయన్నారు. దీంతో పేదలకు గ్యాస్ వాడకానికి దూరమయ్యారన్నారు. సమస్యను గుర్తించిన చంద్రబాబు పేదలకు ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించారన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. జగన్ పాలన లో అన్నివర్గాలన ఇబ్బందులకు గురిచేశారన్నారు. గ్యాస్, కరెంట్, బస్సు చార్జీల పెం పు, నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టంగా మా రిందన్నారు. రాష్ట్రాన్ని బాగుచేసే పాలనాదక్షత గల చంద్రబాబును, కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే డాక్టర్ ఉగ్రను గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అరాచక పాలకుడు జగన్‌రెడ్డిని గద్దె దింపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ము స్లిం మైనారిటీ నాయకులు రోషన్ సందాని, రిజ్వాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ ప్రతులను అందజేస్తున్న ఖాదర్, ముస్లిం నాయకులు

బ్యారన్ దగ్ధం... రూ.5లక్షల ఆస్తినష్టం

జరుగుమల్లి (కొండపి), ఫిబ్రవరి 17 : మండలంలోని చతుకుపాడులో క్యూరింగ్ జరుగుతున్న పొగాకు బ్యారన్ శనివారం దగ్ధమైంది. గ్రామంలో పోకూరి సుబ్బమ్మకు చెందిన బ్యారన్‌లో పొగాకు కాల్పు జరుగుతోంది. ఈ సమయంలో పొగాకు కర్ర మొద్దుగొట్టంపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యారన్‌లోని పొగాకు అల్లుడు కర్ర, టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.5 లక్షల వరకూ ఆస్తి నష్టం సంభవించిందని యజమాని తెలిపారు.

టీడీపీతోనే ప్రత్యేక జిల్లా సాధ్యం

● ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి

● పొదిలి నుంచి భారీగా చేరికలు



కార్యకర్తలతో మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 17: టీడీపీతోనే ప్రత్యేక జిల్లా సాధ్యమని టీడీపీ మార్కాపురం ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో వైసీపీ నుంచి 50 కుటుంబాలు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి టీడీపీలో చేరాయి. వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఇక్కడి ప్రజలను ఓటు అడిగే కనీస అర్హత వైసీపీకి లేదన్నారు. టీడీపీతోనే మార్కాపురం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విషయంలో మార్కాపురం ప్రజలకు ఇప్పటికే స్పష్టత వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో టీడీపీలోకి భారీగా చేరికలుంటాయన్నారు. పార్టీలో చేరిన వారిలో దొడ్డా గోపాల్‌రెడ్డి, టి.లక్ష్మీనారాయణ, వేంపాటి నాగార్జున, సీహెచ్ దిలీప్, పఠాన్ సోహెల్ ఖాన్, డి.అశోక్‌రెడ్డి, సురేంద్ర, నబీ రసూల్, కిరణ్, నిజాముద్దీన్, గుంటక అశోక్ రెడ్డి, కందుల మహేశ్వరరెడ్డి, అశోక్ చారి, వనం శంకరయ్య, కాయకాకుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, టీడీపీ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, వక్కలగడ్డ మల్లికా ర్జున్, పఠాన్ గులాబ్ ఖాన్, ఇబ్రహీం ఖాన్, హుస్సేన్ ఖాన్, మౌలాలి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ షాదీక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు అజెండా

పొదిలి : రాష్ట్రభివృద్ధే చంద్రబాబునాయుడి అజెండా అని టీడీపీ నాయకుడు కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విఘ్నేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నాలుగు, ఐదు వార్డులో శనివారం బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు పెటుబడుదారులు ముందుకు వచ్చేవారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో రావడానికి భయపడుతున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ పరిస్థితుల్లో తప్పనిసరిగా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విడిపోయాన తరువాత గాడితప్పిన ఏపీని టీడీపీ చేతుల్లోకి తీసుకొని ఒక ప్రణాళిక ప్రకారం చంద్రబాబునాయుడు గాడిలో పెట్టారన్నారు. టీడీపీ, జనసేన సారథ్యంలో ఏర్పడే ప్రభుత్వం ప్రజల కలలను సాకారం చేసే విధంగా ఉంటుందన్నారు. రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని గమనించి టీడీపీ పాలన చేసుందన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో చూడని సంక్షేమ పథకాలను టీడీపీ ప్రభుత్వం కల్పించబోతుంద్నారు.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న విఘ్నేష్‌రెడ్డి

నవరత్నాల పేరుతో వసీపీ ప్రభుత్వం నవమోసాలు చేసిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కనుమరుగై దోపిడి పెరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను టీడీపీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు బూత్‌కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మృతి



వెంకట్రావు (ఫైల్)

రాచర్ల, ఫిబ్రవరి 17 : మండలంలోని సోమిదేవిపల్లి గ్రామానికి చెందిన మిలటరీ ఉద్యోగి బత్తుల వెంకటరాజు (40) మృతిచెందాడు. వెంకటరాజు కోల్‌కత్తాలో మిలటరీ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం వాకింగ్ చేస్తుండగా గుండె నొప్పి రావడంతో తోటి ఉద్యోగస్తులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ వెంకటరాజు మృతిచెందాడు. కుటుంబసభ్యులకు సమాచారం అందచేశారు. వెంకటరాజుకు భార్య చంద్రకళ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని ఆదివారం తీసుకువస్తున్నట్లు తెలిపారు.

20 మద్యం సీసాల పట్టివేత

● ఒకరి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

పుల్లలచెరువు, ఫిబ్రవరి 17: మండలంలోని మర్రివేములలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి వారి నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పుల్లలచెరువు ఎస్‌ఐ ఎండీ ఫిరోజ్ ఫాతిమా శనివారం తెలిపారు. మర్రివేముల గ్రామంలో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడులు చేసి 20 మద్యం బాటిళ్లను స్వాధనం చేసుకున్నారు. ఈ కేసులో బందెల వెంగయ్య అనే వ్యక్తికి అరెస్టు చేశారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు.మద్యం విక్రయిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



విశేష అలంకరణలో వేంకటేశ్వరుడు

మార్కాపురం వన్‌టౌన్ : స్థానిక గుండ్లకమ్మ నదీతీరాన వెలసిన కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు ఏవీకే నరసింహాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు శనివారం గరుడ ధ్వజారోహణం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అప్పన్న తిరుమంజనం నిర్వహించారు. ఉభయదాతలుగా ఆలం లింగమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రాత్రి స్వామికి శేషవాహనంపై నగరోత్సవం నిర్వహించారు.

రహదారి భద్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 17: ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రతా అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులకు అసిస్టెంట్ హైవే మెయింటెన్స్ ఇంజినీర్ జి.అశోక్‌రెడ్డి వివిధ రహదారి భద్రతా నియమాలు వివరించారు. భద్రతకు సంబంధించిన ఆచారణాత్మక పరిజ్ఞానం వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఉషా ఈశ్వరన్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డీనేటర్ పుష్పలత పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : వాహనాలు నడిపే వారికి కచ్చితంగా లైసెన్స్ ఉండాలని అలా లేని విరిపై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. పట్టణ సమీపంలోని మార్కెట్ యార్డు వద్ద జాతీయ రహదారి కూడలితో పాటు శనివారం వివిధ ప్రాంతాల్లో వాహనా లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహన దారులను ఆపి కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకపోయినా ఫైన్ వేస్తామని హెచ్చరించారు. ఈయన వెంట పట్టణ, రూరల్ ఎస్‌ఐలు అబ్దుల్ రహమాన్, వెంకటేశ్వరనాయక్‌లు ఉన్నారు.

పొదిలి : ఆటో యజమానులు, డ్రైవర్లు ఉన్న జీవితాలు ఛిద్రం చేసుకోవద్దని ఎస్‌ఐ కోటయ్య అన్నారు. ఆటోలో పరిమితికి మిం ప్రయాణీకులను ఎక్కించుకొని ప్రమాదాలకు గురై ఇబ్బందులపాలు కావద్దని ఆయన కోరారు. శనివారం స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్లో ఆటోడ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు అండగా ఉంటానన్నారు. ఆటో డ్రైవర్లు, యజమానులు ఎవరైనా మద్యంతాగి ఆటోనడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా ఆటోలో ఎక్కిన ప్రయాణీకులతో అసభ్యకరంగా ప్రవర్తించినా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పకడ్బందీగా శివరాత్రికి ఏర్పాట్లు

● సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



పోలీసు సిబ్బంతో మాట్లాడుతున్నసబ్ కలెక్టర్ రాహుల్‌మీనా

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 17: శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శివరాత్రి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా అన్నారు. స్థానిక బొగ్గరపు కళ్యాణ మండపంలో శివరాత్రి ఏర్పాట్లపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖాధికారులు చేపట్టనున్న చర్యలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు మాట్లాడుతూ యాత్రికులకు అనువుగా ఉండేందుకు తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ సీఐ కామేశ్వరి మాట్లాడుతూ భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మార్కాపురం డిపోనుంచి, దోర్నాల బస్టాండు నుండే బస్సులు నడపనున్నట్లు చెప్పారు. నేషనల్‌హైవే అథారిటీ అధికారి నాగస్వామి మాట్లాడుతూ.., కర్నూలు-దోర్నాల రోడ్డు మార్జినులలో గుంతలు పూడ్చేందుకు రూ.36లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. శ్రీశైలంవైపు అవసరమైన ప్రాంతాల్లో ప్రమాదసూచికలు, రోడ్లకు మార్కింగులు వేయనున్నట్లు తెలిపారు. అటవీశాఖ రేంజి అధికారి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మూడు చోట్ల యాత్రికుల సౌలభ్యం కోసం తాగునీటి ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎర్రగొండపాలెం సీఐ రాములునాయక్ మాట్లాడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకుని తిరిగి వెళ్లేందుకు తగిన శాంతిభద్రతలు కల్పించనున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాలతో పాటు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తుంటారన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి చిత్తూరి హారిక, తహసీల్దారు హమీద్, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికాదేవి, ఆర్‌ఐ నాగేశ్వరరావు, ఆర్‌టీవో మాధవరావు, డాక్టర్ భాస్కర్‌కుమార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా..!

తర్లుపాడు, ఫిబ్రవరి 17: తర్లుపాడులో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకి వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా తన తల్లిదండ్రుల పేరు మీద ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా సేవ చేస్తున్నామన్నారు. క్రార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసుల రెడ్డి, దూదేకుల మీరావలి, పలువురు వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరు కానీ ముఖ్య వైసీపీ నాయకులు

తర్లుపాడులో జరిగిన వైసీపీ నాయకుల పరిచయ కార్యక్రమానికి తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిరా, కలుజువ్వలపాడు ఎంపీటీసీ రావి రత్తమ్మ, కేతగుడిపి ఎంపీటీసీ షారోన్‌లు హాజరుకాలేదు. దీంతో పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రత్యేక మేనిఫెస్టో

● ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

గిద్దలూరు, ఫిబ్రవరి 17 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తిరిగి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రత్యేక మానిఫెస్టో ప్రకటిస్తానని మార్కాపురం ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కె.నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్‌కు స్వయంగా లేఖ ఇచ్చిన ఎమ్మెల్యేను తాను ఒక్కడినేనని, ఇంతవరకు ఏ ఒక్క ఆరోపణ నిరూపణ కాలేదని పేర్కొన్నారు. విలేకరులు సైతం తనపై వచ్చిన ఏ ఆరోపణపై అయినా కేస్‌స్టడీ చేసి నిరూపణ చేసి తప్పు చేసినట్లు నిరూపించాలన్నారు. స్థానికంగానే ఉండి ప్రజల కోసం, పార్టీ కోసం పన చేస్తానని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి కడప వంశీధర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బి.విక్రిష్టారెడ్డి, వైసీపీ నాయకులు ఏలం మురళీక్రిష్ణ, ఓబులరావు, ఈశ్వర్‌నాయుడు, రామక్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్‌డీవో

పొదిలి, ఫిబ్రవరి 17 : జగనన్న కాలనీ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కనిగిరి ఆర్డీవో జాన్‌ఎర్విన్ శనివారం పరిశీలించారు. స్థానిక పట్టణంలో నాలుగవ సచివాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంత చేయాలని అందుకు ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తెలియపరచాలని చెప్పారు.

పారదర్శకంగా సేవలు

గిద్దలూరు, ఫిబ్రవరి 17 : గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో పారదర్శకంగా సేవలు అందిస్తామని కమిషనర్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త రిక్షాలలోనే వేయాలన్నారు. దాని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. బకాయి ఉన్న నీటి, ఇంటి, ఖాళీస్థలాల పన్నులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ టపావలి, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై శిక్షణ

ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 17 : ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, ఉద్యోగులు ఈవీఎంల సంపూర్ణ వినియోగంపై ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ తహసీల్దారు భాస్కర్ అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎన్నికల అధికారులకు, ఉద్యోగులకు శనివారం ఎర్రగొండపాలెంలో శిక్షణ ఇచ్చారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్లు సిబ్బందికి అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ నాయకులపై దాడి హేయం

పొదిలి, ఫిబ్రవరి 17 : కాంగ్రెస్ నాయకులపై సత్తెనపల్లి వైసీపీ నాయకుల దాడిచేయడం హేయమైన చర్యని ఏపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి షేక్‌సైదా అన్నారు. ఈ దాడిని కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసగించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నీటిపారుదలశాఖ మంత్రి అంబటిరాంబాబు కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న వారిపై దాడి చేయడం చేతగానితనమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో సమస్యలపై ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, విద్యార్థి యువజన నాయకులపై, విచక్షణ రహితంగా అసభ్య పదజాలంతో తిడుతూ, దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారన్నారు. ఎస్‌ఐ, సీఐలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లోక్ అదాలత్‌పై సమీక్ష



మాట్లాడుతున్న సావదానమ్మ

గిద్దలూరు టౌన్, ఫిబ్రవరి 17 : మార్చి 9న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు అధికారులతో అడిషనల్ జూనియర్ సివిల్ న్యా యాధికారి పి.మేరీ సారాదానమ్మ సమీక్ష నిర్వహించారు. గిద్దలూ రు, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట, కంభం, అర్థవీడు మండలాల్లోని పోలీసు అధికారులతో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ఇరువర్గాల వారితో మాట్లాడి సామరస్యంగా రాజీ చేయాలని సూచించారు. ప్రతి పోలీసుస్టేషన్‌లో ఏఎస్సై హోదాలో కమిటీని నియమించి ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ షేక్ అహమ్మద్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అనంతరం బ్యాంక్, రెవెన్యూ, బీఎస్ఎన్ఎల్ అధికారులతో న్యాయాధికారి దానమ్మ లోక్‌అదాలత్‌పై సమీక్ష నిర్వహించారు.

నికరంపల్లిలో గడ్డివామి దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని నికరంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఆనెకాళ్ల చిన్నవెంకటరెడ్డికి చెందిన గడ్డివాము శనివారం తెల్లవారు జామున దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.30వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేస్తా



నారాయణరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 17: మార్కాపురంలోని ఆటోనగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆటోనగర్ యూనియన్ సభ్యులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఆటోనగర్ అభివృద్ధికి టీడీపీ హయాంలోనే కృషి చేశామన్నారు. ఆటోనగర్ యూనియన్ సభ్యులంతా తన ఆత్మీయ సోదరులన్నారు. టీడీపీ హయాంలో ఆటోమొబైల్ రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆటో నగర్ యూనియన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీజేఏసీ ఆధ్వర్యంలో నిరసన



జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 17: స్థానిక ఎన్‌జీఓ హోం ఎదురు ఏపీజేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తమ డిమాండ్‌లు ప్రభుత్వం తీర్చాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తాలుకా జేఏసీ చైర్మన్ శ్రీనివాసశాస్త్రీ, ఉపాధ్యాక్షులు రమేష్‌రెడ్డి, కార్యదర్శి వి.శ్రీనివాస్, పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, జేఏసీ నాయకులు రవికిరణ్, బాల విజయకుమారి, అందె శ్రీనివాసరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

కంభం : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కంభం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఫించన్‌దారులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ.. పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ ఉద్యోగులు తమ సొంత డబ్బును పీఎఫ్, ఎపిజిఎల్‌ఐ లాంటి పథకాలలో ప్రతి నెలా చెల్లిస్తూ కుటుంబ అవసరాలను వాటి నుండి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారన్నారు. కంభం తాలూకా కేంద్రంలో సుమారు 100 మందితో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశామన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

గిద్దలూరు : సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. వేతన సవరణ, డీఅరియర్స్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, తదితర విషయాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ల సాధన కోసం సమ్మెకైనా సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జెఏసి చైర్మన్ నరేష్‌బాబు, ఎపిటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, కబీర్, కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



దేవస్థాన భూముల్లో ఫెన్సింగ్ వేస్తున్న ఆక్రమణదారులు

దేవస్థాన భూముల్లో ఫెన్సింగ్

» అడ్డుకున్న చైర్మన్

» ఆక్రమణదారులకు నోటీసులు

పామూరు, ఫిబ్రవరి 17 : పట్టణంలోని మదన వేణుగోపాలస్వామి, వల్లీ భుజంగేశ్వరస్వామి దేవస్థానాలకు చెందిన మాన్యం భూముల్లో కొందరు ఆక్రమణదారులు ఫెన్సింగ్ రాళ్లను చుట్టూ పాతుతున్నారు. విరువూరు రోడ్‌లోని దేవస్థాన భూముల్లో హద్దు రాళ్ల, ఇనుప కంచెతో ఫెన్సింగ్ వేస్తుండగా దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు అడ్డుకున్నారు. దేవస్థా భూముల్లో ఫెన్సింగ్ వేయడం, ఇళ్లను నిర్మించడం నేరమన్నారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామని తెలిపారు.

ట్రాఫిక్ సమస్య జటిలం..!

» దిగుమతి లారీలతో స్తంభిస్తున్న వాహన రాకపోకలు

» ప్రజలకు తప్పని ఇబ్బందులు

» పట్టించుకోని అధికారులు



ఎంఎస్సార్ రోడ్డులో షోరూంల వద్ద ఫర్నిచర్ దిగుమతి లోడు లారీల కారణంగా నిలిచిన వాహనాలు

కనిగిరి, ఫిబ్రవరి 17 : కనిగిరిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నరకాన్ని చవిచూస్తున్నారు. డివిజన్ కేంద్రంగా మారడంతో కనిగిరికి ఇతర మండలాల నుంచి వాహనాల రాపోకలతో రద్దీ పెరుగుతోంది. ఇంకో పక్క ఇతర ప్రాంతాల నుంచి నగరంలో షాపులకు వస్తువులను దిగుమతి చేసేందుకు వచ్చే వాహనాలు, లారీలతో రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోతోంది. ప్రధానంగా పగటి పూట ఎంఎస్ఆర్ రోడ్డులో ట్రాఫిక్ మరింత ఇబ్బందిగా మారింది. కనిగిరి ప్రధానంగా షాపులు, షోరూంలు, ఫర్నిచర్ షాపులు ఎక్కువగా ఉండడంతో జనసంచారంతో పాటు వాహనరాకపోకలు ఎక్కువయ్యాయి. మరో పక్క ఆయా షాపుల యజమానులు పగటిపూటే ఇతర ప్రాంతాల నుంచి వస్తువులను దిగుమతి చేసకోవడంతో ఆ రోడ్డులో భారీ వాహనాలను నిలిపి స్టాక్‌ను అన్‌లోడ్ చేసే క్రమంలో మిగతా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభన ఏర్పడుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా చెప్పుల బజారులో రోడ్డు విస్తరణ పనులు చేపట్టక పోవడంతో రద్దీ మరింత పెరిగిపోయింది. ఈ రోడ్డులో వెళ్లాలంటే నరకప్రాయంగా మారింది. నగరికంటి బసవయ్య సెంటర్ మూల నాలుగు మలుపుల వద్ద తోపుడు బళ్లను నిలిపి ఉంచడంతో వాహనరాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అక్కడ విధులు నిర్వహించాల్సిన పోలీసు సిబ్బంది ఏమీ చేయలేక చేతులెత్తేస్తున్నారు. నగరికంటి బసవయ్య సెంటరు వద్ద నుంచి బొడ్డు చావిడి వద్దకు వెళ్లాలంటే పాదచారులు, వాహనదారులు ఫీట్లు కొట్టాల్సిందే. రోడ్డు విస్తరణ పనులు మధ్యలో అర్ధంతరంగా నిలిచిపోవడంతో కుచించుకపోయిన ఆ రోడ్డులో వెళ్లాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. పామూరు బస్టాండ్ సెంటరులో భారీ వాహనాలు మలుపు తిరిగే సమయంలో అక్కడి నుంచి ఒంగోలు బస్టాండు వరకు మరోపక్క కపిలా లాడ్జీ వరకు గంటల కొద్ది నిలిచిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ కోసం ప్రత్యేక నియమించిన పోలీసు సిబ్బంది సహనం కోల్పోయి విధులు చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషించడంతో పాటు భారీ వాహనాలు, దిగుమతి లారీలకు పగటిపూట అనుమతి నిలిపివేస్తే సమస్యకు కొంత తీరినట్లే అని ప్రజలు భావిస్తున్నారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు బొల్లా

డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

పామూరు, ఫిబ్రవరి 17 : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు కోరారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, శంకర కంటి ఆసుపత్రి, జననీ చారిట్రబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరుగనుంది. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఉచిత కంటి శిబిరంపై సమావేశం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి వెళ్లేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కంటి పరీక్షలు చేసి, శుక్లాలు ఉన్నవారికి గుంటూరులోని శంకర నేత వైద్యాలయంలో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారని తెలిపారు. డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో బస్సులో ఇక్కడి నుంచి తీసుకెళ్లి ఆపరేషన్ అనంతరం తిరిగి బస్సులో ఇళ్లకు చేరుస్తారని తెలిపారు. ఉగ్ర అందించే ఉచిత సేవలను పేదలు వినియోగించుకోవాలని కోరారు. ఆయనతోపాటు టీడీపీ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ ఖాజారహంతుల్లా, సయ్యద్ అమీర్‌బాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, ముబినా మౌలాలి, మన్నం రమణయ్య, చినహజరత్, టీవీకే, సుబ్బారావు, గోళ్ల వీరబాబు, మండ్ల రమణయ్య ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు

ముండ్లమూరు, ఫిబ్రవరి 17 : సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొనేందుకు వచ్చే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నామని తహసీల్దార్ జే మధుబాబు అన్నారు. శనివారం మండలంలోని పెదరావిపాడు, నాయుడుపాలెం, ఉమామహేశ్వర అగ్రహారంలోని పోలింగ్ కేంద్రాలు 220, 221, 217, 216ని పరిశీలించారు. ఓటర్లకు రెండు కిలో మీటర్ల దూరం ఉంటే అక్కడినే పోలింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వసతులు పూర్తి చేయాలని మధుబాబు ఆదేశించారు. సమస్యలు ఉంటే చెప్పాలని గ్రామస్థులను కోరారు. కార్యక్రమంలో సెక్టార్ అధికారి రామకృష్ణ, ఏఎస్ఐ బీ పవన్ కుమార్ వీఆర్‌వోలు బ్రహ్మతేజ, కే దయానందం, బీఎల్‌వోలు అంజలి, కంప్యూటర్ దేవకాంత్ ఉన్నారు.

ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ డైరెక్టర్‌గా జయంతి



ముండ్లమూరు, ఫిబ్రవరి 17 : ఏపీ మహిళా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు మేడికొండ జయంతిని నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ జయలక్ష్మి నుంచి శనివారం ఉత్తర్వులు అందాయి. జయంతి మండల సచివాలయ కన్వీనర్‌గా పని చేస్తున్నారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి రావడానికి జిల్లా వైసీపీ అధ్యక్షుడు జంకెం వెంకటరెడ్డి, మాజీ మంత్రి బాలినేని, ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి జయంతి కృతజ్ఞతులు తెలిపారు. ఆపదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని ఆమె తెలిపారు.



సూపర్‌సిక్స్ ప్రతులను అందజేస్తున్న ఖాదర్, ముస్లిం నాయకులు

ప్రతి పథకం పేదోడి కోసమే

టీడీపీ సూపర్‌సిక్స్‌పై నేతల ఇంటింటి ప్రచారం

కనిగిరి, ఫిబ్రవరి 17: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి పేదా లబ్ధి పొందేలా మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను పొందుపరిచారని టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని 13 వార్డులో టీడీపీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు పాలనలో ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే అంతకుమించిన సంక్షేమ పథకాలను పేదల బతుల్లో ధైర్యం, ఆర్థిక భరోసా కల్పించనున్నారని నాయకులు ప్రజలకు వివరించారు. టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు గుడిపాటి ఖాదర్ మాట్లాడుతూ టీడీపీతోనే మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. అందుకే సూపర్‌సిక్స్ పథకాల్లో మహిళలకే అధిక ప్రాధాన్యతను చంద్రబాబు ఇచ్చారన్నారు. ప్రతి ఇంట్లో చదువుకుంటున్న వారికి ఏడాదికి రూ.15వేలు, ఇల్లు లేని వారికి 2 సెంట్ల స్థలం, ప్రతి మహిళకు ఏడాదికి రూ.15వేలు అందజేస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయన్నారు. దీంతో పేదలకు గ్యాస్ వాడకానికి దూరమయ్యారన్నారు. సమస్యను గుర్తించిన చంద్రబాబు పేదలకు ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించారన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. జగన్ పాలనలో అన్నివర్గాలన ఇబ్బందులకు గురిచేశారన్నారు. గ్యాస్, కరెంట్, బస్సు చార్జీల పెంపు, నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్రాన్ని బాగుచేసే పాలనాదక్షత గల చంద్రబాబును, కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే డాక్టర్ ఉగ్రను గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అరాచక పాలకుడు జగన్‌రెడ్డిని గద్దె దింపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు రోషన్ సందాని, రిజ్వాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసగించిన జగన్‌రెడ్డిని గద్దె దింపుదాం

ఏపీ ఉద్యోగ జేఏసీ నాయకుల ధర్నా



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జేఏసీ ఉద్యోగులు, సిబ్బంది

కనిగిరి, ఫిబ్రవరి 17 : 2019 ఎన్నికలకు ముందు కల్లబొల్లి హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుదామని ఏపీ ఉద్యోగ సంఘ తాలూకా అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాత పీఆర్‌సీని అమలు చేస్తామని మాట తప్పారన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన 30 శాతం ఐఆర్‌ను మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఓపీఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదనపు క్వాంటమ్ పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించాలని డీఏ, పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న వివిధ శాఖల్లోని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు మీ గడ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన మెడికల్ బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేయడంపై మండిపడ్డారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి మానసిక ఒత్తిడికి కారణమైన జగన్‌రెడ్డిని గద్దె దించాలన్నారు. ఎన్నికలకు ముందు ఊకదంపుడు వాగ్దానాలు గుప్పించి వాటిన అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు ఆరోగ్యరీత్యా ఇబ్బందులు వస్తే ఏ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్‌ను పరిగణనలోకి తీసుకోవటం లేదన్నారు. దీంతో ఉద్యోగులు పలు ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. మాటతప్పను, మడమ తిప్పనని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి జగన్ ఇప్పుడు మాటతప్పి మడమతప్పారని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో ఏవోకు అందచేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకుల తుమ్మా వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, నాయబ్‌రసూల్, మాలకొండయ్య ఏపీటీఎఫ్ నాయకులు రహ్మత్‌బాషా, ఖాదర్‌బాషా, హజరత్‌ఆలీ, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ అధికారులు రషీద్, నరసింహారావు, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు నాగమల్లేశ్వరరెడ్డి, అంకమరాజు, రాంప్రసాద్, సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది ఎంవీఎస్ పార్వతి ఐసీడీఎస్, తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.కాగా చలో విజయవాడకు వెళ్లకుండా సర్కిల్ పరిధిలోని 10 మందికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు.

సీపీఎస్ ఉద్యోగులకు నోటీసులు

పీసీపల్లి, ఫిబ్రవరి 17 : సీపీఎస్ ఉద్యోగులపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేస్తూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని కోరితే ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీనిపై సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఈనెల 18న ఒపీఎస్ పేరుతో సభ నిర్వహించేందుకు చలోవిజయవాడకు పిలుపునిచ్చింది. ఉద్యోగులు సభలో పాల్గొనేందుకు విజయవాడ వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. శుక్ర, శని వారాల్లో పాఠశాలల వద్దకు వెళ్లిన పోలీసులు అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారు. 149 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమానికి వెళ్లవద్దని, అక్కడికి వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొనవద్దని, పోలీసులు ఇచ్చిన నోటీసులను అతిక్రమించి అక్కడకు వెళ్లి ఏదైనా అసాంఘీక సంఘటనలో పాల్గొని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ నోటీసులో పేర్కొన్న పోలీసులు ఉద్యోగులను బైండోవర్ చేసుకున్నారు.



ఉపాధ్యాయుడికి నోటీసు ఇస్తున్న పోలీసు

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

దర్శి, ఫిబ్రవరి 17 : ఎంతోకాలంగా అపరిశుభ్రంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కెవీజీ కీర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఏళ్ల తరబడి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 12వ పీఆర్‌సీ అమల్లో భాగంగా 30 శాతం ఐఆర్ ప్రకటనతో పాటు జీపీఎస్, సీపీఎస్ రుద్దు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ దర్శి తాలూకా యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి బీజేఎస్ హెరాల్డ్, అసోసియేట్ అధ్యక్షుడు సీహెచ్‌టీఎస్ నాయుడు, ట్రెజరర్ సీహెచ్ నాగముని, ఏటీయూసీ సెంట్రల్ కమిటీ సభ్యుడు జీవీ సుబ్బయ్య ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో డీపీవో విచారణ

» బిల్లులు చెల్లించలేదని స్పందనలో కాంట్రాక్టర్ ఫిర్యాదు

» డబ్బులు ఇవ్వాలని సర్పంచ్‌కు ఆదేశం

కురిచేడు, ఫిబ్రవరి 17: కురిచేడు పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నారాయణరెడ్డి శనివారం సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లతో మాట్లాడారు. తాము పనిచేసిన పనులకు సంబంధించి బిల్లులు రాలేదని కురిచేడుకు చెందిన ఓ యువకుడు స్పందనలో ఫిర్యాదు చేయగా ఆ విషయమై విచారణకు వచ్చినట్లు సమాచారం. ఆ యువకుడిని పంచాయతీ కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. అతడి బిల్లులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లకు డీపీవో ఆదేశించారు. తాము ఆ డబ్బులు తీసుకోలేదని తామెందుకు ఇవ్వాలని సర్పంచ్ అడిగినట్లు తెలిసింది. పూర్తి స్థాయి విచారణ చేద్దామని, ముందు అతడి బిల్లులు ఇవ్వాలని డీపీవో సూచించగా త్వరలో చెల్లిస్తామని వారు తెలిపారు. అలాగే కాటంవారిపల్లెకు చెందిన ఓ నాయకుడు సైతం తమ బిల్లులు రాలేదని డీపీవోకు ఫిర్యాదు చేయగా విచారణ చేస్తామని సర్ది చెప్పి పంపారు. ఆయన వెంట ఈవో ఆర్డీ ప్రసాదరావు, అధికారులు ఉన్నారు.

దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

ముండ్లమూరు, ఫిబ్రవరి 17 : వెనుకబడిన దర్శి నియోజకవర్గాన్ని జడ్పీ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఆమె శనివారం మండలంలోని నూజెండ్లపల్లి, సుంకరవారిపాలెం గ్రామాల్లో పర్యటించారు. ముండ్లమూరు మండలంలో ఇప్పటికే అనేక గ్రామాలకు జడ్పీ నిధులు కేటాయించి వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డికి అఖండ స్వాగతం లభించింది. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ బంకా నాగిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రత్నరాజు, వైసీపీ మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ చొప్పరపు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు బ్రహ్మం, మాజీ సర్పంచ్‌లు చింతా శ్రీనివాసరెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి, మేదరమెట్ల కోదండ రామయ్య, మందలపు అశోక్, గోరంట్ల ఆంజనేయులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు జడ్పీ చైర్‌పర్సన్ పర్యటన

దొనకొండ, ఫిబ్రవరి 17 : జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం దొనకొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, వైసీపీ మండల ఇన్‌చార్జి కే రమణారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న పార్టీ కన్వీనర్ శ్రీనివాసులు

వైసీపీ అవినీతి పాలనపై పోరుబాట

దర్శి, ఫిబ్రవరి 17 : వైసీపీ అవినీతి పాలనపై ఈనెల 22వ తేదీ నుంచి పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తామని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలకు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. వైసీపీ పాలకుల దోపిడీని ప్రజలకు వింవరించి వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డిని గద్దె దింపేలా చైతన్యవంతులను చేస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం శ్రీనివాసులు, బీజేపీ నాయకులు టీ నారాయణరెడ్డి, రామాంజనేయులు, అచ్చుత శరత్, డీ వెంకటరెడ్డి, వెంకటసుబ్బయ్య, బ్రహ్మయ్య, బసవేశ్వరరావు పాల్గొన్నారు.

మొదలైన బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



యజ్ఞం చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

కురిచేడు, ఫిబ్రవరి 17: కురిచేడు - దర్శి రోడ్డులో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. శనివారం దేవాలయ ప్రాంగణంలో యజ్ఞయాగాదులు ప్రారంభించారు. రుత్వికులు వేద మంత్రోచ్ఛారణ మధ్య నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ కమిటీవారు తెలిపారు.

పంచాయతీ పాలనకు మూడేళ్లు

పామూరు, ఫిబ్రవరి 17 : గ్రామ పంచాయతీ పాలక వర్గం ఏర్పడి నేటికి మూడేళ్లు పూర్తయినట్లు సర్పంచ్ అల్లూరి రాగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ చాంబర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మూడేళ్ల పాలన పూర్తయినందుకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వైపీ సాయికిరణ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.





సభకు హాజరైన జనసందోహం

గెలుపు మనదే..

ఇక ఫ్యాన్ రెక్కలు ముక్కలే







- రాష్ట్రంలో టీడీపీ, జనసేన సునామీ
- పర్చూరు రాజకీయం రాష్ట్రానికే కేస్‌స్టడీ
- రా.. కదలి రా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

ప్రభుత్వ అవాంతరాలు ఎదిరించి.. పోలీసుల ఆంక్షలు అధిగమించి.. జనసంద్రం ఇంకొల్లుకు తరలివచ్చింది. భారీగా జనం తరలివచ్చిన బహిరంగ సభలో మీ కోసం వచ్చా.. మీ వెంటే ఉంటా అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు అభయం ఇచ్చారు. సీఎం జగన్ నుంచి వైసీపీ నేతల అక్రమాలపై సెటైర్లు వేస్తూ, జగన్‌రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూ, అక్రమాలను మననం చేస్తూ చంద్రబాబు చేసిన ప్రసంగం సభికులను ఉర్రూతలూగించింది. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని 7 నియోజక వర్గాల్లోని అక్రమాలను ఎండగడుతూ, నేతలకు చురకలు అంటిస్తూ, అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే హామీలను వివరించారు. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపిచ్చారు.

చీరాల, ఫిబ్రవరి 17: గెలుపు మనదే.. అనుమానం లేదు.. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి.. మీ కోసం పనిచేస్తా.. రాజకీయాన్ని కలుషితం చేసిందెవరో తెలుసుగా.. అతడ్ని సాగనంపుదాం. ఇక మిగిలింది 52 రోజులే. కౌంట్ డౌన్ స్టార్టయ్యింది. ఇక ఫ్యాన్ రెక్కలు ముక్కలు ముక్కలే.. తెరలు కట్టుకుని తిరగడం కాదు.. పర్చూరు పౌరుషం చూడు జగన్‌రెడ్డి. సభకు వచ్చిన జనసంద్రాన్ని టీవీలలో చూడు. చూస్తే రాత్రికి నిద్ర కూడా రాదు. నీ డబ్బు సంచులు, అక్రమ కేసులతో ఎవరినీ ఆపలేవు.. అని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులోని తారకరామ విజయభేరి ప్రాంగణంలో జరిగిన రా.. కదలి రా సభలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శనివారం టీడీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. సీఎం జగన్ పెట్టే ప్రతీ స్కీం వెనుక ఓ స్కాం ఉంటుంది. ల్యాండ్, శాండ్, మైన్స్, వైన్ ఇలా ప్రతి అంశంలో వైసీపీ ప్రభుత్వానిది అక్రమార్జనే. సహజ వనరులను దోపిడీ చేసి సీఎం జగన్ తన ఆస్తులు పెంచుకున్నాడు. రాష్ట్ర ప్రజలను బాధితులను, పేదలను దేశానికి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సైకో బాధితులే. అందులో నేను ఉన్నాను.. పవన్‌కళ్యాణ్ ఉన్నారు.. ప్రజలందరూ ఉన్నారని చంద్రబాబు వివరించారు. పర్చూరులో పాలకపార్టీ చేసిన అక్రమాలు రాష్ట్రానికి కేస్ స్టడీ. విధ్వంసం, దొంగ ఓట్లు, అక్రమ కేసులు ఇలాంటివి ఎన్నో చేశారు. ఓట్లు తొలగించడానికి దాదాపు 14,000 ఫాం 7లు దరఖాస్తు చేశారు. తాడేపల్లిలో పెద్ద సైకో ఉంటే ఇక్కడ చిన్న సైకో ఉన్నారు. 2019లో చీరాలలో ఛీకొట్టించుకున్న వ్యక్తి ఇక్కడ దొంగ ఓట్లు చేర్చడం, గ్రానైట్ వ్యాపారులపై అక్రమ కేసులు బనాయించాడు. ఆ బకారుసు రుడ్ని కాదని మరొకతన్ని తెచ్చారు. ఎవరు వచ్చినా ఇక్కడ సాంబశివరావు గెలుపును ఆపలేరు. తనిఖీల పేరుతో అధికారుల వాహనాల్లోనే కారం, కర్రలు తీసుకువచ్చారు. వాటిపై సాంబశివరావు పోరాడారు. గ్రానైట్ కేసులపై అద్దంకిలో ఎమ్మెల్యే రవి కుమార్ సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడారు. కొండేపి ఎమ్మెల్యే బలావీరాంజనేయ స్వామి సంతనూతలపాడు ఎమ్మెల్యేపై అసెంబ్లీలో ధీటుగా వ్యవహరించారు. ప్రతి నాయకుడు ఇలానే పోరాడాలి.



చంద్రబాబును సన్మానిస్తున్న ముస్లిం,ఇతర నాయకులు

వైసీపీ నేతలకు చురకలు

- వేమూరులో మంత్రి అక్కడ చెత్త, సంతనూతలపాడులో ఏమవుతాడు. అక్కడ కూడా చెత్తే కదా. ఆ చెత్తను ఎక్కడకు పంపాలి డంపింగ్ యార్డుకు కదా. ఇసుక అక్రమాలలో రూ.100 కోట్లుపైగా సంపాదించాడు.
- చీరాలలో 2019లో మనం గెలిపించిన దుర్మార్గుడు కష్టాల్లో వెళ్లిపోయాడు. మరలా గెలిపిస్తే మన దగ్గరకు వస్తామంటున్నారు. మనం నమ్ముతామా.
- రేపల్లెలో మోపిదేవి ఇక శాశ్వతంగా పేకాట ఆడుకోవడమే.
- బాపట్లలో కోనది కోట్లు కొల్లగొట్టిన ఘనత. కోన రఘుపతి కమర్షియల్ రఘుపతిగా మారాడు. ఇంటి పర్మిషన్, రియల్ ఎస్టేట్ వెంచర్ వేయాలన్నా డబ్బు చెల్లించాల్సిందే.
- బాపట్ల ఎంపీకి చెరుకుతోటలు కాల్చడం, కబ్జాలు, బెదిరింపులు, మట్టి, గ్రావెల్ దోపిడీ మాత్రమే తెలుసు.



పార్టీ జెండా ఊపుతున్న అధినేత చంద్రబాబు



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



ప్రసంగిస్తున్న వేగేశన నరేంద్రవర్మ



మద్యం బ్రాండ్‌లను చూపిస్తున్న యువత



ప్రసంగిస్తున్న మాజీ ఎంపీ శ్రీరాం మాల్యాద్రి

అందరి బాధ్యత నాదే..

అధికారంలోకి వచ్చాక అందరి బాధ్యత తీసుకుంటా. నేతన్నల కోసం టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తా. చేనేత కార్మికులకు కేటగిరీని బట్టి 200 నుంచి 500 వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు సెంట్లులో ఇళ్లు కట్టిస్తాం. ఇంకొల్లుతో పాటు ముస్లిం సోదరులున్న చోట ఆటోనగర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తాం. గండ్లకమ్మ మరమ్మతులు చేపడతాం. పర్యాటకంగా బీచ్‌లను అభివృద్ధి చేస్తాం. గ్రానైట్ పరిశ్రమకు పూర్వవైభవం తెస్తాం. గుంటూరు ఛానల్ పొడిగింపు చేస్తాం. సాకి, ఆలేరు, రొంపేరుల పనులుతో పాటు, గోదావరి జలాలు సాగర్ రైట్ కెనాల్‌కు తరలింపు, కొమ్మమూరు కాలువ పనులు చేపడతాం. విదేశీ విద్య, పండుగ కానుకలు, అన్నా క్యాంటీన్‌లు కొనసాగుతాయి.

చంద్రబాబుది పాలనా దక్షత

గతంలో కొమ్మమూరు, సాగర్ కాలువలకు తక్కువ నీరున్నప్పుడు కూడా రైతులు ఎక్కువ పంటలు పండించారని, అది చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనమని ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఇప్పుడు వాటర్ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రా.. కదలి రా సభ జరగకుండా అనేక కుట్రలు చేశారని వాటన్నింటిని ఎదుర్కొన్నామన్నారు. తాడికొండ, అద్దంకి, రేపల్లె ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి, చీరాల, బాపట్ల, సంతనూతలపాడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు ఎం.ఎం కొండయ్య, వేగేశన నరేంద్రవర్మ, బి.ఎన్ విజయ్‌కుమార్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎంపీ శ్రీరాం మాల్యాద్రి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్, విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ వైసీపీ నియంత పాలనకు చరమ గీతం పాడదామన్నారు. జగన్‌కు టీడీపీ, జనసేన శ్రేణులు కుర్చీ మడత పెట్టాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డిని సాగనంపేందుకు సైకిల్, గ్లాస్ గుర్తులపై బటన్ నొక్కాలన్నారు.

రా కదిలిరా.. జనసంద్రం

ప్రభుత్వం గడచిన మూడు రోజులుగా ఏదో ఒక విధంగా సభకు అవాంతరాలు సృష్టించే ప్రయత్నం చేయగా.. వాటిని ఛేదించి టీడీపీ నేతలు సభను విజయవంతం చేశారు. దాదాపు లక్షమంది సభకు హాజరుకాగా మరో 50 వేల మంది ట్రాఫిక్ ఇక్కట్ల వల్ల సభాస్థలికి చేరుకోలేకపోయారు. శనివారం కూడా పాలకపార్టీ పోలీసులను స్వల్ప సంఖ్యలోనే భద్రత కోసం నియమించడంతో పాటు ట్రాఫిక్‌ను గాలికొదిలేసింది. టీడీపీ వలంటీర్లే పెద్ద సంఖ్యలో సేవలందించడంతో సభ సజావుగా జరిగింది. సభ జరిగే నాలుగు వైపుల ఉన్న రహదారుల్లో దాదాపు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. వాటిని నియంత్రించే వారే కరువయ్యారు. ఇంకొల్లులో జరిగిన తెలుగుదేశం, జనసేన పార్టీల రా.. కదలి రా సభ జనసంద్రాన్ని తల పించింది. నిర్ణీత సమయం 2 గంటల కు సభ ప్రారంభించారు. నాయకులు వైసీపీ అకృత్యాలను ఎండగడుతూ ప్రసంగాలు చేశారు. గం.3.40 కు వేదిక పైకి చంద్రబాబు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవల మైనింగ్ అధికారుల చర్యలకు బాధితులైన గ్రానైట్ వ్యాపారులను ఎమ్మెల్యే ఏలూరి చంద్రబాబుకు పరిచయం చేశారు. అనంతరం గంట సేపు చంద్రబాబు ప్రసంగం చేశారు. టీడీపీ, జనసేన జెండాలను ఊపుతూ సైకో పోవాలి, సైకిల్ రావాలి అన్న పాట డీజేలతో సభ ఉర్రూతలూగింది.



చంద్రబాబుతో ఎమ్మెల్యేలు అనగాని, ఏలూరు సమాలోచన



చంద్రబాబుతో దగ్గుమళ్ల ప్రసాదరావు అభివాదం



సభా వేదికపై ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తూ...



వేదికపై బాపట్ల జిల్లా టీడీపీ, జనసేన నాయకులు



అభిమానులతో కదలిన దగ్గుమళ్ళ

బాపట్ల: విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో చంద్రబాబునాయుడు రా కదలిరా సభకు తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో కార్యకర్తలతో కలసి వెళ్లిన ఆయన చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయన భుజం తట్టి, ఏర్పాట్లపై ప్రశంసించారు. దీంతో దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఆయన అనుచరులు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం కావాలని బాపట్ల పార్లమెంట్‌లో దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలు అవసరమని అభిమానులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాధేయ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ దగ్గుమళ్ళ రాధేయ్, టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య, బాపట్ల పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు జంగం ప్రవీణ్, విశ్రాంత సీఈవో జంగం రాజశేఖరరావు, పర్చూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, దేవరపల్లి రాజేష్, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజని, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, షేక్.నజ్మా తదితరులు పాల్గొన్నారు.



వేగేశన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ


కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న శరత్

ఉద్యమం తీవ్రతరం

- జిల్లావ్యాప్తంగా కొనసాగిన ఉద్యోగుల ఆందోళన
- సమస్యలు పరిష్కరించకపోతే సత్తాచూపుతామని హెచ్చరిక
- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: ప్రభుత్వం ఇదే నిరంకుశ విధానాలను అవలంబిస్తే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సి వస్తోందని ఏపీజేఏసీ నేతలు హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లావ్యాప్తంగా ఆందోళనలు కొనసాగించారు. ఏపీజేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు శనివారం తాలూకా కేంద్రాలతోపాటు ఒంగోలులో భారీ ధర్నాలు నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో జేఏసీ జిల్లా ఛైర్మన్ కూచిపూడి శరత్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగుల వైద్య సదుపాయం కోసం ప్రతినెల జీతాల నుంచి చందా జమ చేస్తున్నా ఎటువంటి సేవలు అందని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి మంజేష్, శివకుమార్, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, షరీఫ్, ప్రసన్న, కిషోర్, సునీల్, రోజ్‌కుమార్, మాధవి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు


వైసీపీ ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయుడు (వృత్తంలో)

వైసీపీ ర్యాలీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

తర్లుపాడు, ఫిబ్రవరి 17 : మార్కాపురం నియోజకవర్గానికి తొలిసారిగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు వస్తున్న తరుణంలో ఆ పార్టీశ్రేణులు తర్లుపాడులో ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో కలుజువ్వలపాడు పంచాయతీలోని లక్ష్మక్కపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్‌బాబు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ర్యాలీలకు దూరంగా ఉండాల్సిన ప్రభుత్వ ఉద్యోగి అందునా అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు వైసీపీ కార్యకర్తగా మారడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. పాఠశాలకు సెలవు పెట్టి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకూడదనే ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు ఉపాధ్యాయులు బేఖాతర్ చేస్తున్నారని చెప్పడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తోంది.

డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17 : జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేయడంతో పాటు ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ముగ్గురిని ఇక్కడ నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. పీఎస్‌వీపీ ఆర్‌అండ్‌ఆర్ యూనిట్ కంభం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా డి.నాగజ్యోతిని నియమించగా మార్కాపురం ఆర్‌అండ్‌ఆర్ ఎస్‌డీసీగా పోలూరు శ్రీలేఖను నియమించారు. సివిల్ సప్లయిస్ విజిలెన్స్-1 డిప్యూటీ కలెక్టర్‌గా ఎ.కుమార్‌ను నియమించారు. మార్కాపురం ఆర్‌అండ్‌ఆర్ ఎస్‌డీసీగా పనిచేస్తున్న రామసుబ్బయ్యను అన్నమయ్య జిల్లా కేఆర్‌సీసీ ఎస్‌డీసీగా, సివిల్ సప్లయిస్ విజిలెన్స్ ఎస్‌డీసీగా పనిచేస్తున్న రాజకుమారిని విజయవాడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సివిల్ సప్లయిస్ డీఎంగా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన గ్లోరియాను చిత్తూరు జడ్పీ సీఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

సీఎం ఒంగోలు పర్యటన వాయిదా

- 23న వచ్చే అవకాశం

ఒంగోలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 17: సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒంగోలు పర్యటన వాయిదా పడినట్లు తెలిసింది. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్.అగ్రహారం, మల్లేశ్వరపురం, వెంగముక్కపాలెం, యరజర్లలో ఒంగోలు నగరంలోని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసేందుకు సీఎం ఈనెల 20న వస్తున్నట్లు ముందస్తుగా జిల్లా అధికార యంత్రాంగాన్ని సమాచారం అందించింది. దీంతో అధికారులు యుద్ధప్రాతిపదికన లేఅవుట్, రోడ్ల పనులను ప్రారంభించారు. సుమారు 22 వేలమందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండటంతో ఆ పనులు ఈనెల 20వతేదీ నాటికి పూర్తయ్యే పరిస్థితి లేదు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో ఈనెల 23వతేదీకి తాత్కాలికంగా సీఎం పర్యటనను ఖరారు చేసినట్లు తెలిసింది. అప్పటికి పనులు పూర్తయితే సీఎం కార్యక్రమం ఉండే అవకాశం ఉంది. అక్కడ పనులు పూర్తికాని పక్షంలో మరో రెండు రోజులు వాయిదా పడే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు ఒంగోలుకు సీఎం పర్యటన నేపథ్యంలో ఎన్.అగ్రహారం వద్ద బహిరంగసభ వేదికతో పాటు ఇతర పనుల్లో అధికారయంత్రాంగం నిమగ్నమయ్యారు.


ఇతర ప్రాంతాలకు వలసబాట పట్టిన మూగజీవాలు

వేసవికి ముందే గోవుల వలస

దొనకొండ, ఫిబ్రవరి 17 : తినేందుకు మేత కరువై.. తాగేందుకు నీరు దొరక్క పాపం మూగజీవాలు వలసబాట పట్టాయి. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వేసవి మొదలు కాకుండానే కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయి. గ్రామాలను, కుటుంబాలను వదిలి వేసవి ప్రారంభంలోనే వలసబాట పట్టాల్సి వచ్చిందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగొండపాలెం, దోర్నాల ప్రాంతాలకు చెందిన కొందరు పశుపోషకులు ఆ ప్రాంతంలో మేత కరువై ఆవులను రహదారి వెంట తోలుకుంటూ గుంటూరు ప్రాంతానికి వలసబాట పట్టారు. తమ ప్రాంతంలో పశువులను పగలంతా పొలాల వెంట తోలినా మేత దొరక్క ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. దీంతో మేత, నీరు దొరికే ప్రాంతాలకు మూడు, నాలుగు నెలల పాటు వలస వెళ్లి, ఆ ప్రాంతాల్లో మేపుకొని తిరిగి గ్రామాలకు వస్తామని తెలిపారు.

వైసీపీ అవినీతి పాలనపై పోరుబాట

దర్శి, ఫిబ్రవరి 17 : వైసీపీ అవినీతి పాలనపై ఈనెల 22వ తేదీ నుంచి పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తామని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాదపాకుల శ్రీనివాసులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలకు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు.

మోసగించిన జగన్‌రెడ్డిని గద్దె దింపుదాం

ఏపీ ఉద్యోగ జేఏసీ నాయకుల ధర్నా



కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కనిగిరి, ఫిబ్రవరి 17 : 2019 ఎన్నికలకు ముందు కల్లబొల్లి హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుదామని ఏపీ ఉద్యోగ సంఘ తాలూకా అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాత పీఆర్‌సీని అమలు చేస్తామని మాట తప్పారన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన 30 శాతం ఐఆర్‌ను మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఓపీఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదనపు క్వాంటమ్ పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించాలని డీఏ, పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న వివిధ శాఖల్లోని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు మీగడ వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన మెడికల్ బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేయడంపై మండిపడ్డారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టి మానసిక ఒత్తిడికి కారణమైన జగన్‌రెడ్డిని గద్దె దించాలన్నారు. ఎన్నికలకు ముందు ఊకదంపుడు వాగ్దానాలు గుప్పించి వాటిని అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు ఆరోగ్యరీత్యా ఇబ్బందులు వస్తే ఏ ఆసుపత్రుల్లో ఈహెచ్‌ఎస్‌ను పరిగణనలోకి తీసుకోవటం లేదన్నారు. దీంతో ఉద్యోగులు పలు ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. మాటతప్పను, మడమ తిప్పనని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి జగన్ ఇప్పుడు మాట తప్పి మడమతప్పారని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో ఏవోకు అందచేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు తుమ్మా వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, నాయబ్‌రసూల్, మాలకొండయ్య, ఏపీటీఎఫ్ నాయకులు రహ్మత్‌బాషా, ఖాదర్‌బాషా, హజరత్‌ఆలీ, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, వ్యవసాయశాఖ అధికారులు రషీద్, నరసింహారావు, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు నాగమల్లేశ్వరరెడ్డి, అంకమరాజు, రాంప్రసాద్, సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది ఎంపీఎస్ పార్వతి ఐసీడీఎస్, తదితర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.కాగా చలో విజయవాడకు వెళ్లకుండా సర్కిల్ పరిధి లోని 10 మందికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు.

సీపీఎస్ ఉద్యోగులకు నోటీసులు

పీసీపల్లి, ఫిబ్రవరి 17 : సీపీఎస్ ఉద్యోగుల పై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేస్తూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని కోరితే ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీనిపై సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈనెల 18న ఒపీఎస్ పేరుతో సభ నిర్వహించేందుకు చలోవిజయవాడకు పిలుపునిచ్చింది. ఉద్యోగులు సభలో పాల్గొనేందుకు విజయవాడ వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. శుక్ర, శని వారాల్లో పాఠశాలల వద్దకు వెళ్లిన పోలీసులు అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారు. 149 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమానికి వెళ్లవద్దని, అక్కడికి వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొనవద్దని, పోలీసులు ఇచ్చిన నోటీసులను అతిక్రమించి అక్కడకు వెళ్లి ఏదైనా అసాంఘీక సంఘటనలో పాల్గొని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ నోటీసులో పేర్కొన్న పోలీసులు ఉద్యోగులను బైండోవర్ చేసుకున్నారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా రవితేజయాదవ్

ఒంగోలు నగరం , ఫిబ్రవరి 17: జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా జి.రవితేజయాదవ్‌ను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ప్రధాన కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా రవితేజయాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజెస్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో జాబ్‌మేళాలు నిర్వహించి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల

ఒంగోలు నగరం, ఫిబ్రవరి 17: 2021-2022 సంవత్సరంలో విడుదల చేసిన దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెరిట్ జాబితాను ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూపు 4, క్లాస్ 4 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో తుది మెరిట్ జాబితాను ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. మెరిట్ జాబితాపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు 08592-281310 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

ఓపీఎస్ పునరుద్ధరణకు పోస్టుకార్డు ఉద్యమం

చీమకుర్తి,ఫిబ్రవరి17: ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరణకై ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు.రాజకీయపార్టీలు తమ మ్యానిఫెస్టోలో ఓపీఎస్ పునరుద్ధరణ అంశాన్ని చేర్చాలని కోరుతూ చీమకుర్తిలో యూటీఎఫ్ నాయకులు కార్డులను పోస్టుచేశారు. చల్లా శ్రీనివాసరావు, అక్బర్, నల్లూరి వెంకటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.32కోట్లు రద్దు చేసి.. రూ.2.38కోట్లు ఇచ్చారు!

ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు రోడ్ల మరమ్మతుల డ్రామా

టీడీపీ హయాంలో 22 రహదారులకు నిధులు

వైసీపీ వచ్చిన వెంటనే రివర్స్

ఐదేళ్లుగా గోతులమయమైనా పట్టించుకోని వైనం

ఇప్పుడు అరకొర మంజూరు

త్వరలో కోడ్ రానున్న నేపథ్యంలో పనులపై ప్రజల అనుమానం


సింగరాయకొండ నుంచి శానంపూడి వెళ్లే రోడ్డులో పడిన పెద్ద గొయ్యి

సింగరాయకొండ, ఫిబ్రవరి 17 : టీడీపీ ప్రభుత్వ హయాంలో కొండపి నియోజకవర్గంలోని 22 రోడ్ల అభివృద్ధికి రూ.32 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించే సమయానికి ఎన్నికలు వచ్చాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. ఐదేళ్లుగా రోడ్ల మరమ్మతులను పూర్తిగా విస్మరించింది. దీంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా ఎక్కడ చూసినా అధికభాగం రోడ్లపై గజానికో గుంత కనిపిస్తోంది. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా, ప్రయాణం నరకయాతనగా మారినా నూతన రోడ్ల నిర్మాణం అటుంచి కనీసం గుంతల్లో తట్టెడు మట్టి కూడా పోయలేదు. దీంతో కొండపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. వీటి గురించి పలుసార్లు అధికారపార్టీ నాయకులకు ప్రజలు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

గుంతలు పూడ్చడానికి నిధులు

సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందు ఇప్పుడు గుంతలను పూడ్చడానికి ప్రభుత్వం అరకొరగా నిధులు విడుదల చేసింది. నియోజకవర్గంలో 27 రోడ్ల మరమ్మతులకు రూ.2.38 కోట్లను ప్రకృతి విపత్తుల నిధి నుంచి మంజూరు చేసింది. అధికారులు పనులకు అంచనాలు తయారు చేసి, టెండర్లు ఆహ్వానించి వాటిని ఖరారు చేయడానికి సుమారు నెల రోజులు పట్టే అవకాశం ఉంది. ఈలోపు ఎన్నికల కోడ్ వస్తే పనులు ప్రారంభించడం సాధ్యపడదు. ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టడానికి ఈ తంతు నడుపుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో కందుకూరు రోడ్డు నుంచి పటికినేనివారిపాలెం వరకూ రహదారి నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరు చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడేళ్ల తరువాత కందుకూరు రోడ్డు నుంచి బాలయోగి నగర్ జంక్షన్ వరకూ కొద్దిదూరం మాత్రమే రోడ్డు వేసి చేతులెత్తేసింది. ఇప్పుడు ఆ రోడ్డు మరమ్మతులకు రూ.12 లక్షలు కేటాయించడం అభివృద్ధి పట్ల వైసీపీకి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తున్నదన్న విమర్శలు వస్తున్నాయి.

టీడీపీ హయాంలో మంజూరైన నిధులు రద్దు

కొండపి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చొరవ తీసుకొని ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద 22 రోడ్ల అభివృద్ధికి రూ.32 కోట్లను మంజూరు చేయించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులన్నింటినీ అర్ధంతరంగా రద్దు చేసింది. దీంతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం పూర్తిగా అటకెక్కింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతో అవి ఎంత వరకు జరుగుతాయన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

రైళ్లలో చోరీలకు పాల్పడే ఇరువురు అరెస్టు

ఒంగోలు(క్రైం), ఫిబ్రవరి17: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురుని అరెస్టు చేసి ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు తెలిపారు. శనివారం ఒంగోలులోని రైల్వే పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరాయకొండకు చెందిన బాల్సూరి శివ, నెల్లూరు జిల్లాకు చెందిన బాలుడు చిన్న వయస్సు నుంచి మద్యానికి బానిసై రైళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో చీరాల రైల్వే ఎస్సై కొండయ్య నేతృత్వంలో సిబ్బంది ఇరువురు దొంగలను పట్టుకుని కోర్టుకు హాజరుపరిచామని తెలిపారు.

మద్యం స్వాధీనం

పరిమితికి మించి మద్యం అక్రమంగా రవాణా చేస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగిని అరెస్టు చేసినట్లు రైల్వే సీఐ శ్రీకాంత్‌బాబు తెలిపారు. శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా రాజమండ్రికి చెందిన కంచర్ల విజయానంద్ వద్ద 13 ఫుల్ బాటిళ్ల మద్యం దొరికింది. దీంతో అతనిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

హైస్కూలు ప్లస్ టీచర్ల ఇంక్రిమెంట్‌పై స్పష్టత

ఒంగోలు(విద్య), ఫిబ్రవరి 17: పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు హైస్కూలు ప్లస్ (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలు) లో పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు ఉపాధ్యాయులకు ఒక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలంటూ జిల్లా ఖజానాశాఖాధికారులను ఆ శాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఇంక్రిమెంట్‌కు అన్ని అలవెన్స్‌లు వర్తిస్తాయి. దీనిని ఉపాధ్యాయుల బేసిక్ పేలో కలపవద్దని సూచించారు. హైస్కూలు ప్లస్ ఫర్ గర్ల్స్‌లో పనిచేసేవారికి మాత్రమే ఈ ఇంక్రిమెంట్ వర్తిస్తుంది. ఈ ఉపాధ్యాయులు తిరిగి తమ మాతృ పాఠశాలలకు రివర్స్ అయినా బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్ళినా ఇంక్రిమెంట్ కోల్పోతారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ప్రతి పథకం పేదోడి కోసమే..

టీడీపీ సూపర్‌సిక్స్‌పై నేతల ఇంటింటి ప్రచారం


సూపర్‌సిక్స్ ప్రతులను అందజేస్తున్న ఖాదర్, ముస్లిం నాయకులు

కనిగిరి, ఫిబ్రవరి 17: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి పేదా లబ్ధి పొందేలా మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను పొందుపరిచారని టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని 13 వార్డులో టీడీపీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు పాలనలో ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే అంతకుమించిన సంక్షేమ పథకాలను పేదల బతుల్లో ధైర్యం, ఆర్థిక భరోసా కల్పించనున్నారని నాయకులు ప్రజలకు వివరించారు. టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు గుడిపాటి ఖాదర్ మాట్లాడుతూ టీడీపీతోనే మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. అందుకే సూపర్‌సిక్స్ పథకాల్లో మహిళలకే అధిక ప్రాధాన్యతను చంద్రబాబు ఇచ్చారన్నారు. ప్రతి ఇంట్లో చదువుకుంటున్న వారికి ఏడాదికి రూ.15వేలు, ఇల్లు లేని వారికి 2 సెంట్ల స్థలం, ప్రతి మహిళకు ఏడాదికి రూ.15వేలు అందజేస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయన్నారు. దీంతో పేదలకు గ్యాస్ వాడకానికి దూరమయ్యారన్నారు. సమస్యను గుర్తించిన చంద్రబాబు పేదలకు ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించారన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. జగన్ పాలనలో అన్నివర్గాలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. గ్యాస్, కరెంట్, బస్సు చార్జీల పెంపు, నిత్యావసరాల ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్రాన్ని బాగుచేసే పాలనాదక్షత గల చంద్రబాబును, కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే డాక్టర్ ఉగ్రను గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అరాచక పాలకుడు జగన్‌రెడ్డిని గద్దె దింపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు రోషన్ సందాని, రిజ్వాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివరాత్రికి పకడ్బందీగా ఏర్పాట్లు

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా


పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్నసబ్ కలెక్టర్ రాహుల్‌మీనా

పెద్ద దోర్నాల, ఫిబ్రవరి 17: శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శివరాత్రి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా అన్నారు. స్థానిక బొగ్గరపు కళ్యాణ మండపంలో శివరాత్రి ఏర్పాట్లపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖాధికారులు చేపట్టనున్న చర్యలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు మాట్లాడుతూ యాత్రికులకు అనువుగా ఉండేందుకు తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ సీఐ కామేశ్వరి మాట్లాడుతూ భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మార్కాపురం డిపోనుంచి, దోర్నాల బస్టాండు నుండే బస్సులు నడపనున్నట్లు చెప్పారు. నేషనల్‌హైవే అథారిటీ అధికారి నాగస్వామి మాట్లాడుతూ.., కర్నూలు-దోర్నాల రోడ్డు మార్జినులలో గుంతలు పూడ్చేందుకు రూ.36లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. శ్రీశైలంవైపు అవసరమైన ప్రాంతాల్లో ప్రమాద సూచికలు, రోడ్లకు మార్కింగులు వేయనున్నట్లు తెలిపారు. అటవీశాఖ రేంజి అధికారి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మూడు చోట్ల యాత్రికుల సౌలభ్యం కోసం తాగునీటి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎర్రగొండపాలెం సీఐ రాములునాయక్ మాట్లాడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకుని తిరిగి వెళ్లేందుకు తగిన శాంతిభద్రతలు కల్పించనున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాలతో పాటు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తుంటారన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి చిత్తూరి హారిక, తహసీల్దారు హమీద్, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికాదేవి, ఆర్‌ఐ నాగేశ్వరరావు, ఆర్‌టీవో మాధవరావు, డాక్టర్ భాస్కర్‌కుమార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలినేని మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు!

- జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్

ఒంగోలు(కలెక్టరేట్); ఫిబ్రవరి 17: ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ పేర్కొన్నారు. ఇప్పుడు 25వేల మందికి పట్టాలు పంపిణీ చేస్తామని హడావుడి చేస్తున్నారని, అందువల్ల వచ్చే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో శనివారం జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్‌గా నియమితులైన జడా బాలనాగేంద్రయాదవ్ ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రియాజ్ మాట్లాడుతూ అర్హులైన పేదలకే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు

ఇంకొల్లు, ఫిబ్రవరి 17: అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో అన్నివర్గాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శనివారం ఇంకొల్లులో జరిగిన రా కదిలి రా సభలో ఆయన మాట్లాడారు. రైతాంగానికి సరైన సమయంలో సాగునీరు అందించకపోవడంతో ఈప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత ప్రభుత్వంలో తక్కువ నీరు ఉన్నా పంటలు పండించేలా చేసిన ఘనత చంద్రబాబుదని గుర్తుచేశారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవని, ఉద్యోగాలు చేసే ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు లేవని అన్నారు. మద్య నిషేధమని ప్రగల్భాలు పలికి జేబ్రాండ్లతో సామాన్యుల జీవితాలతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలుగుజాతి గుర్తింపునకు నిర్విరామంగా కృషిచేసే వ్యక్తి చంద్రబాబునాయుడని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అరాచక పాలనతో తప్పుడు కేసులు బనాయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. ఎన్ని అడ్డంకులు పెట్టినా సభకు వేలాది మంది తరలివచ్చి సంఘీభావం తెలపడం అభినందనీయమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మీప్రాంతంలో ఏమి అభివృద్ధి జరిగిందో, వైసీపీ పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. యువత భవిష్యతును తీర్చిదిద్దే సత్తా ఉన్నా నాయకులు చంద్రబాబు అని ఏలూరి పేర్కొన్నారు.

సత్తా ఉన్న నాయకుడు ఏలూరి

సత్తా ఉన్న నాయకుడు ఏలూరి సాంబశివరావు అని చంద్రబాబు ప్రశంసించారు. ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడుతూ చీరాలలో చీఅన్న ఓ వైసీపీ నాయకుడు పర్చూరు నియోజకవర్గంలో కబ్జాలు, అక్రమకేసులు, ఫాం 7తో 14 వేల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నించిన దొంగపై పోరాడి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ముగ్గురు పోలీసులను సస్పెండు చేయించిన ఏలూరి సత్తా కలిగిన నాయకుడని ప్రశంసించారు. పర్చూరు ప్రాంత ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇంకొల్లులో ఆటోనగర్ ఏర్పాటుచేసి ముస్లింలకు అండగా ఉంటామన్నారు. పర్చూరులో పేదలకు 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రానైట్ యజమానులు ఎదుర్కొంటున్న న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పంట కాల్వలను ఆధునీకరించి సాగునీరందిస్తామని చెప్పారు. గోదావరి నీళ్ల సాగర్ కుడికాల్వకు తీసుకొచ్చి పంటలకు నీళ్లు అందించే బాధ్యత నాది అని చెప్పారు. నన్ను నమ్మండి.. మీ భవిష్యత్తులో వెలుగు నింపుతానని చంద్రబాబు పేర్కొన్నారు. సభలో ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, స్వామి, సత్యప్రసాద్, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, నక్కా ఆనందబాబు, టీడీపీ కనిగిరి, బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఉగ్ర నరసింహారెడ్డి, నరేంద్రవర్మ, ఉండవల్లి శ్రీదేవి, జనార్దన్, జనసేన నాయకులు రియాజ్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.




ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు, చంద్రబాబుతో ముచ్చటిస్తున్న ఏలూరి



చంద్రబాబు సభకు తరలివచ్చిన టీడీపీ శ్రేణులు





ఇంకొల్లులో జరిగిన రా కదలిరా సభలో చంద్రబాబుతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ బాపట్ల పార్లమెంట్ నాయకుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తెలుగు మహిళల కేరింతలు, సభకు తరలివస్తున్న టీడీపీ శ్రేణులు

చంద్రబాబు సభకు భారీగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

మార్టూరు, ఫిబ్రవరి 17: ఇంకొల్లులో శనివారం జరిగిన రా కదలిరా చంద్రబాబు సభకు మార్టూరు, యద్దనపూడి మండలాలనుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజానీకం భారీగా తరలివెళ్లారు. ముఖ్యంగా మహిళలు భారీగా వెళ్లారు. మార్టూరులోని విద్యానగర్, తూర్పు బజారు, చౌదరి నగర్, కాకతీయ నగర్, తదితర కాలనీల నుంచి మహిళలు సొంతంగా వాహనాలలో తరలివెళ్లారు. ద్రోణాదుల గ్రామం నుంచి మూడు ట్రాక్టర్లలో మహిళలు సభకు వెళ్లారు. ఇతర గ్రామాల నుంచి కూడా కార్య కర్తలు వాహనాలలో తరలి వెళ్లారు. కొన్ని గ్రామాల నుంచి ఆటోలలో కార్యకర్తలు మధ్యాహ్నం 3 గంటలకు తరలివెళ్లారు. ద్విచక్రవాహనాలపై యువకులు, పార్టీ కా ర్యకర్తలు భారీగా చంద్రబాబు సభకు వెళ్లారు. టీడీపీ నాయకులు తాటి నాగేశ్వర రావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, కోటపాటి సురేష్, కామేపల్లి హరిబాబు, కమ్మ శివనాగేశ్వరరావు, షేక్ ఫరూక్, మిన్నెకంటి రవికుమార్, అడుసుమల్లి వెంకట శ్రీనివాసరావు, శానంపూడి చిరంజీవి, శివరాత్రి శ్రీను, మహిళా నాయకురాలు ఉప్పుటూ రు రమాదేవి తదితరులు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

యద్దనపూడి మండలం నుంచి భారీగా వాహనాలలో నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు సభకు తరలివెళ్లారు. నాయకులు నల్లపనేని రంగయ్యచౌదరి, రావిపాటి సీతయ్య, బోయపాటి సాంబయ్య, గుదే తారకరామారావు, కోయ సతీష్, కొరటాల వంశీ తదితరుల పర్యవేక్షణలో ఆయా గ్రామాల నుంచి కార్యకర్తలు వాహనాలలో తరలి వెళ్లారు. యద్దనపూడిలో పార్టీ కార్యాయం వద్ద నుంచి 70 మంది యువకులు బైక్‌లతో ర్యాలీగా చంద్రబాబు సభకు తరలి వెళ్లారు. కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి వాసు, షేక్ బాజి, సూరిశెట్టి సతీష్, జంపని వీరయ్య, టి.కొండలరాయుడు తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు.



చినగంజాం: రా కదలి రా సభకు తరలివెళ్తున్న టీడీపీ నేతలు

ఇంకొల్లు సభకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

చినగంజాం, ఫిబ్రవరి 17: ఇంకొల్లులో శనివారం జరిగిన రా కదలి రా సభకు చినగంజాం మండలం నుంచి భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో శనివారం ఇంకొల్లులో జరిగిన సభలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో ఆసోది సుబ్బారెడ్డి, చెరుకూరి రాఘవయ్య, రాయని ఆత్మారావు, టి.జయరావు, నరహరి శ్రీనివాసరావు, మెటుమ్రి రామసుబ్బారావు, సందు శ్రీనివాసరావు, టి.రాజశేఖర్, నక్కల వీరరాఘవులు, వడ్లమూడి సత్యనారాయణ, యార్లగడ్డ లక్ష్మి, కోకి భాస్కర రెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, దండుప్రోలు తిరుపతిరావు, కె.విష్ణు, రాజు వెంకటేశ్వరరెడ్డి, షేక్ జిలాని, సీహెచ్ వెంకటరావు, జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికులు వాహనాల్లో తరలివెళ్లారు.



మార్టూరులో పార్టీ కార్యాలయం నుంచి తరలివెళుతున్న టీడీపీ కార్యకర్తలు

పర్చూరులో సందడి..

పర్చూరు, ఫ్రిబవరి 17: వైసీపీ ప్రభుత్వ విధ్వంసం, అరాచక పాలనను ఎండకట్టడంతోపాటు, రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేసేందుకు ఇంకొల్లు వేదికగా చేపట్టిన రా తరలి రా కార్యక్రమానికి శనివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్కారు. ఆయా గ్రామాల నుంచి స్వచ్ఛందంగా నాయకులు వాహనాలను ఏర్పాటుచేసుకుని చంద్రన్న సభకు వెళ్కారు. గ్రామాల నుంచి పర్చూరు కేంద్రంగా వాహనాలు తరలివెళ్లడంతో సందడి వాతావరణం నెలకొంది. యువకులు పెద్ద సంఖ్యలో బైక్‌పై ర్యాలీగా ఇంకొల్లు వెళ్కారు. తొలుత స్థానిక బొమ్మల సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంకొల్లు సభకు వెళ్కారు.

అలాగే, కారంచేడు మండలంలోని ఆయాగ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులతోపాటు, జనసేనులు భారీ ఎత్తున వాహనాలను ఏర్పాటుచేసుకుని చంద్రబాబు ఆధ్వర్యంలో చేపట్టిన రా కదలి రా సభకు తరలివెళ్కారు. తొలుత స్థానిక కాలువ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల ద్వారా ఇంకొల్లుకు ర్యాలీగా వెళ్కారు.

చంద్రబాబు ఇంకొల్లులో తలపెట్టిన రా కదలి రా సభను విజయవంతం చేయాలని ఇంకొల్లు మంలం ఇడుపులపాడు గ్రామానికి చెందిన సుభానీ తన ద్విచక్రవాహనంపై ఎన్టీఆర్, చంద్రబాబు, ఏలూరి ఫొటోలను ఏర్పాటుచేసి ప్రచారం నిర్వహించి అభిమానం చాటుకున్నారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం చేపట్టేవరకు తాను పార్టీ గెలుపుకోసం ఉచితంగా ప్రచారం చేస్తానని చెప్పారు.

జగన్ సభల కోసమేనా ఆర్టీసీ బస్సులు

» వైసీపీ అరాచకాలకు త్వరలో ముగింపు
» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, ఫిబ్రవరి 17: సీఎం జగన్ పర్యటనలు ఎక్కడఉన్నా ఆర్టీసీ బస్సులను అక్కడికి తీసుకెళ్లడం దారుణమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. దీంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలోని గుంటుపల్లి గ్రామంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం వలంటీర్ల సమావేశానికి బస్సులు రద్దు చేశారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో జరిగే జగన్ సభ కోసం ఉన్న బస్సులను అక్కడికి పంపుతున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు ఉన్నది ప్రజల కోసమా, జగన్ కోసమా అనేది అర్థం కావటం లేదన్నారు. అదేమంటే పెత్తందార్లు, పేదలు అని జగన్ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. గ్రామాలలోని నిరుపేదలు పట్టణ ప్రాంతాలకు వైద్యం కోసం గాని, వారి పిల్లల చదువుల కోసం గాని వెళ్లాలంటే బస్సులు లేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. ఇవేమి కనిపించని వైసీపీ ప్రభుత్వం పేదలను తీవ్రంగా మోసం చేస్తుందన్నారు.

అద్దంకి నియోజకవర్గంలో పల్లె వెలుగు బస్సులను తరచూ రద్దు చేస్తున్నారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో ముగింపు పలుకుతారని అన్నారు. ఇప్పటికే ప్రజలు సార్వత్రిక ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. గ్రామాలలో టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం బెదిరింపులకు దిగుతుందన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనాలను చూసి వైసీపీలో వణుకు మొదలైందన్నారు. సమావేశంలో మండల పార్టీ నేతలు మలినేని గోవిందరావు, మందలపు సుధాకర్, పుచ్చకాయల సుబ్బరామయ్య, మాలపాటి పోతురాజు, దూళిపాళ్ల పూర్ణయ్య ఆదిశేషయ్య, పున్నారావు, పుచ్చకాయల వెంకట్రావు, బండారు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



గుంటుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

వాలీబాల్ విజేత సెయింట్ ఆన్స్ జట్టు

చీరాల, ఫిబ్రవరి 17: గుంటూరులోని ఆర్‌ఆర్ అండ్ జేసీలో స్పోర్ట్స్ ఫెస్ట్ -2024లో భాగంగా జరిగిన వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు క్రీడాకారులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు, పీఈటీ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ విజేతగా నిలిచిన తమ కళాశాల జట్టుకు రూ.10వేలు ప్రైజ్ మనీతో పాటు, సర్టిఫికెట్లు, కప్పు అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్వీ రమణమూర్తి, విభాగాధిపతులు డాక్టర్ ఎస్.అనిల్ కుమార్, డాక్టర్ లక్ష్మీతులసి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వాలీబాల్ జట్టు క్రీడాకారులతో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చంద్రబాబు సభకు కదలిన దగ్గుమళ్ళ సైన్యం

బాపట్ల, ఫిబ్రవరి 17: తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ సీటు ఆశిస్తున్న విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో చంద్రబాబునాయుడు సభకు తరలి వెళ్కారు. ఇంకొల్లులో జరిగిన రా కదలిరా కార్యక్రమానికి పార్లమెంట్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు దగ్గుమళ్ళతో కలిసి వెళ్కారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో అక్కడకు వెళ్ళి అధినేత చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా చంద్రబాబు ఆయన భుజం తట్టి ప్రజలకు అభివాదం చేశారు. బహిరంగవేదిక ఏర్పాట్లపై ప్రశంసించారు. దీంతో దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఆయన అనుచరులు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం కావాలని బాపట్లపార్లమెంట్‌లో దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలు అవసరమని అభిమానులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాధేయ్ గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఎండీ దగ్గుమళ్ళ రాధేయ్, టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య, బాపట్ల పార్లమెంట్ క్రిస్టియన్‌సెల్ అధ్యక్షుడు జంగం ప్రవీణ్, విశ్రాంత సీఈవో జంగం రాజశేఖరరావు, పర్చూరు నియోజకవర్గ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు, దేవరపల్లి రాజేష్, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజని, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, షేక్ నజ్మా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



కొప్పెరపాడులో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుభద్ర

బల్లికురవ, ఫిబ్రవరి 17: సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్టు తహసీల్దార్ సుభద్ర తెలిపారు. శనివారం మండలంలోని కొప్పెరపాడు, వైదన గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలల హెచ్‌ఎంలతో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహించే గదులలో విద్యుత్ వసతి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్వేయర్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చీరాలటౌన్, ఫిబ్రవరి 17: కక్షిదారులు విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీమార్గంలో ముందుకు సాగాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ న్యాయాధికారి ఎం.సుధ పేర్కొన్నారు. మార్చి 9న స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులకు పరిష్కారం పొందవచ్చునని తెలిపారు.

నేడు మార్టూరులో ఉచిత వైద్య శిబిరం

మార్టూరు, ఫిబ్రవరి 17: మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్లో గుంటూరు వేదాంత హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిబిరంలో పలురకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మార్టూరు ప్రాంతవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.

మద్యం మత్తులో యువకుడు మృతి

పంగులూరు, ఫిబ్రవరి 17: అతిగా మద్యం సేవించి మండలంలోని జనకవరంకు చెందిన నూతలపాటి సుబ్బారావు (26) మృతిచెందాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి మాటలు లెక్కచేయకుండా నిత్యం మద్యం సేవిస్తుంటాడు. ఈక్రమంలో పూటుగా మద్యం తాగిన సుబ్బారావు పంగులూరు శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయానికి పడమటి వైపు ఉన్నపొలాలలో విగతజీవుడై పడిఉన్నాడు. శనివారం ఉదయం పొలం పనులకు వెళ్ళిన కూలీలు చూసి పంచాయతీ అధికారులకు సమాచారమిచ్చారు. స్థానిక వీఆర్వో చింపారావు, మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని బంధువులకు సమాచారమిచ్చారు. అతిగా మద్యం తాగి తన కుమారుడు మృతి చెందాడని మృతుడి తల్లి తెలిపింది. మృతిపై ఎలాంటి అనుమానం వ్యక్తం చేయకపోవడంతో పోలీసులు మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

నేడు దత్తపాదుకా క్షేత్రంలో ప్రత్యేక పూజలు

అద్దంకి, ఫిబ్రవరి 17: అద్దంకి పట్టణంలోని దత్తపాదుకా క్షేత్రంలో ఆదివారం దత్తపీఠ ఉత్తరాధీశులు దత్తవిజయానందతీర్థ స్వామీజీచే ప్రత్యేక పూజలు, హోమం జరుగుతాయని దత్తపాదుకా క్షేత్రం కమిటీ చైర్మన్ నాగసూరి హనుమత్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకు స్వాగత సభ, అనుగ్రహ బాషణ, శౌర హోమం, పూర్ణాహుతి జరుగుతాయని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు శ్రీచక్రార్చన, దివ్యనామ సంకీర్తన జరుగుతాయని తెలిపారు.

ఆత్మీయ సభను జయప్రదంచేయాలి

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 17: అద్దంకిలోని అంబేడ్కర్ భవనంలో ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే మాదిగ, ఉప కులాల ఆత్మీయ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఆలూరి చిరంజీవి మాదగ కోరారు. శనివారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఆత్మీయ సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ కందుల గంగాధర్, పల్లెపోగు త్రిపుర మాదిగ, పత్తిపాటి నాగయ్య మాదిగ, మల్లెల ప్రసాద్ మాదిగ, కొండ్రు సామ్యేలు మాదిగ, సాంసన్, దేవదాసు, బాబురావు, యేహాను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 17: రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, సమస్యలను పరిచ్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎన్జీవో నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శనివారం ఎన్జీవో అద్దంకి తాలూకా అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఎన్జీవో కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ షేక్ బహబూబ్ సుభానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి.కిరణ్‌కుమార్, తాళ్ళూరి రమేష్‌బాబు, ఏడుకొండలు, ఆర్.అమర్‌నాథ్, రమణరావు, వందనం బాబు, రవికుమార్, అర్జునరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రవికుమార్ పర్యటన వివరాలు

అద్దంకి, ఫిబ్రవరి 17: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పలుకార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు రావినూతల, 10 గంటలకు అద్దంకి పట్టణంలోని 11వ వార్డు, 11.30కి గుంటూరు, 12.30 గంటలకు విజయవాడలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థిగా జోసఫ్

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 17: బీఎస్పీ అద్దంకి నియోజకవర్గ అభ్యర్థిగా మందా జోసఫ్‌ను పార్టీ అధిష్ఠానం ప్రకటంది. ఈ సందర్భంగా జోసఫ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర అధ్యక్షుడు బక్కపరం జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని జోసఫ్ తెలిపారు.

20న మున్సిపల్ సమావేశం

అద్దంకి, ఫిబ్రవరి 17: అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కమిషనర్ అబ్దుల్ రషీద్ తెలిపారు. సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షత వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

నేడు నాగులపాడు సొసైటీ పాలకమండలి ప్రమాణస్వీకారం

అద్దంకి, ఫిబ్రవరి 17: నాగులపాడు సొసైటీ అధ్యక్షుడిగా అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన మానికొండ నాగరాజు, సభ్యులుగా తిమ్మాయపాలెం వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటాపురంకు చెందిన భీమనాధం రాఘవరెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం ఉదయం కూకట్ల కన్వెన్షన్‌లో జరుగుతుందని చైర్మన్ మానికొండ నాగరాజు తెలిపారు.






గ్యాలరీలో సందర్శకుల సందడి



నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళుతున్న రాకెట్

షార్ సత్తా

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 17 : శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్ మరోమారు సత్తాచాటింది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి దేశ ప్రతిష్టను పెంచింది. వాతావరణ పరిస్థితుల అధ్యయనం కోసం పంపిన ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని శనివారం సాయంత్రం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.18.46 నిమిషాల్లో జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్ మూడు దశలను పూర్తి చేసుకొని ఉపగ్రహాన్ని విజయవంతంగా రోదసిలోకి చేర్చడంతో షార్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.ప్రయోగాన్ని వీక్షించేందుకు మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 10 వేలమందికి పైగా విచ్చేశారు. వీరిలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరూ ఉదయం నుంచే షార్ సమీపంలో ఉన్న సందర్శకుల గ్యాలరీకి చేరుకొన్నారు. రాకెట్ నింగికెగిరిన సమయంలో ప్రేక్షకుల కరతాళధ్వనులతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. షార్ నుంచి ఇప్పటి వరకు 91 ప్రయోగాలు చేపట్టారు. తాజా ప్రయోగం 92వది కాగా జీఎస్ఎల్వీ-మార్క్ 2 ప్రయోగాల్లో 16వ ప్రయోగం కావడం విశేషం. కాగా ఈ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరికి శనివారం ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ పూజలు చేశారు.అలాగే తిరుమల, శ్రీకాళహస్తీశ్వరాలయంలో జీఎస్ఎల్వీ-ఎఫ్14 నమూనాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షార్ గ్రూపు డైరెక్టర్ గోపికృష్ణ ఉన్నారు.



రాకెట్ మొదటి దశ



రెండవ దశ



రాకెట్ నుంచి విడిపోతున్న ఉపగ్రహం

● **థర్డ్ జనరేషన్ శాటిలైట్**

ఇన్‌శాట్-3డీఎస్ 3వ తరం వాతావరణ ఉపగ్రహానికి తదుపరి మిషన్‌గా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఉపగ్రహం ప్రస్తుతం పనిచేస్తున్న ఇన్‌శాట్-3డీ, ఇన్‌శాట్-3డీఆర్ ఉపగ్రహాల సేవలకు కొనసాగింపుగా వాతావరణ సేవలను మెరుగు పరచనుంది.





మాఘమాసం వచ్చేసిందోచ్..

ఇక పెళ్లిళ్లే పెళ్లిళ్లు!

● ఒకటికానున్న వేలాది జంటలు ● మే, జూన్ మాసాల్లో మూఢం

నెల్లూరు (సాంస్కృతికం) : మాఘమాసం ప్రారంభమైంది అంటే శుభకార్యాలకు తెరలేచిందని అర్థం. ఓ వైపు వివాహాలు.. మరోవైపు గృహప్రవేశాలు ఇతర శుభకార్యాలు జోరుగా జరగనున్నాయి. ఈ నెల 18 నుంచి 29వ తేదీ వరకు, మార్చి నెలలో 1, 2, 3, 4, 5, 6, 7, 10, 11, 12 తేదీలు, ఏప్రిల్ 18, 19, 20, 21, 22వ తేదీలలో శుభముహూర్తాలు ఉన్నాయి. ఈ రెండు నెలల్లో సుమారు 290కి పైగా వివాహ ముహూర్తాలు ఉన్నాయి. మే, జూన్ నెలల్లో మూఢం రావడంతో ముహూర్తాలు లేవు. జూలైలో 9, 11, 12, 13, 14, 15వ తేదీల తర్వాత నవంబరు నెల వరకు పెళ్లి ముహూర్తాలు లేవు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏప్రిల్ నెలలోపే వివాహాలు చేసేయాలన్న ఆతృతతో ముహూర్తాలు పెట్టించుకున్నారు. మాఘ మాసం, పాల్గుణ మాసం ముహూర్తాలలోనే అత్యధికంగా జంటలు ఒకటి కాబోతున్నాయి. సరాసరి జిల్లావ్యాప్తంగా మాఘ మాసంలో సుమారు 6వేల జంటలకు పైగా వివాహాలు జరుగుతాయని పురోహితులు తెలిపారు. అలాగే గృహ ప్రవేశాలు, ఇతర శుభకార్యాలు కూడా జోరుగా జరగనున్నాయి.

● **పురోహితులకు డిమాండ్**

పెళ్లిళ్ల సీజన్ కావడంతో పురోహితులు, మంగళ వాయిద్యకారుల కొరత ఏర్పడింది. ఇందుకోసం పౌరోహితులను తమిళనాడు, కర్నాటక తదితర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు. దీంతో ఒక్కో పురోహితుడికి రూ.10వేల నుంచి 50వేల వరకు డిమాండ్ ఉంది. ఇక భజంత్రీలకు కూడా రూ.25వేల నుం 1.50 లక్షల వరకు డిమాండ్ ఉంది. జిల్లాలోని కల్యాణ మండపాలు, సత్రాలు, దేవాలయాలు, ఫంక్షన్ హాల్స్ ఇప్పటికే బుక్ అయిపోయాయి. ఇవి దొరకని వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కల్యాణ మండపాల అద్దెలు పెరిగాయి. రూ.50వేల నుంచి 2.50లక్షల వరకు చొప్పున వసూలు చేస్తున్నారు. కల్యాణ వేదికల డెకరేషన్లు రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు డెకరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. కట్నాలు, కానుకలు కాక వివాహానికి మధ్య తరగతి కుటుంబాలకు కనీసం రూ.3లక్షలు దాటుతుండగా, పెద్ద తరగతులకు సరాసరి రూ.50లక్షలకుపైగా దాటుతోంది. వివాహాల జోరు పెరగడంతో దాదాపు 36 విభాగాలకు చేతినిండా పని దొరుకుతోంది. భోజనాలు, విందులకు కూడా కనీసం రూ.లక్షన్నర నుంచి రూ.3లక్షలకుపైగా హోటల్స్, క్యాటరింగ్ సంస్థలు వసూలు చేస్తున్నాయి. ఫొటోలు, వీడియో, పాటకచేరీలు వంటి వినోద కార్యక్రమాలకు కూడా రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. బంగారం, వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరుకులు, గృహోపకరణాల షోరూమ్‌లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. వివాహ పత్రికలు దుకాణాలు, ముద్రణాలయాల్లోనూ ఆర్డర్లు ఎక్కువయ్యాయి. ఈ రెండు నెలలు వివాహాలకు శ్రేష్ఠమైన మాసాలు కావడంతో జిల్లా అంతా పెండ్లి బాజాలు మారుమోగుతున్నాయి.



ఎన్నికల విధుల నుంచి ట్రెజరీ ఉద్యోగులకు మినహాయింపు

నెల్లూరు (హరనాథపురం) : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల నుంచి ట్రెజరీ ఉద్యోగులకు మినహాయింపు నిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారని ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ట్రెజరీలో బిల్లులతో పాటు ఎన్నికల ఖర్చుల బిల్లుల చెల్లింపులు, ఎన్నికల సందర్భంలో పట్టుపడ్డ డబ్బును ట్రెజరీలో భద్రపరచడం వంటి ఎన్నో విధులు ట్రెజరీ ఉద్యోగులు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ విషయాన్ని తమ సంఘం తరపున ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

మార్చి 30లోపు బకాయిలు చెల్లించాలి

● పెన్షనర్ల సంఘం డిమాండ్

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 17 : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు మార్చి 30 లోపు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు నగరంలో నిరసనగా స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు తాలూకా కార్యాలయానికి వెళ్లి అక్కడ ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఉపాధ్యక్షుడు ఎస్‌కె.ఖాసిం, ప్రెసిడెంట్ ఎస్ఎం.గౌస్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్‌వీ.మూర్తి, కుడుముల సుబ్బారావు, ఖాజారసూల్, తదితరులు పాల్గొన్నారు.

● కోవూరు, పొదలకూరులలో అధికారుల బృందం పర్యటన
● కోళ్ల ఫారాలు, దుకాణాల మూసివేత
● కోళ్లు తరలించకుండా చెక్‌పోస్టుల ఏర్పాటు
● వైరస్‌పై ప్రజలకు అవగాహన

'బర్డ్ ఫ్లూ' కట్టడికి విశ్వప్రయత్నం

నెల్లూరు (వ్యవసాయం), ఫిబ్రవరి 17 : జిల్లాలో బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు విస్తృతంగా జరుగుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత తమ సిబ్బందిని వెంటబెట్టుకుని కోవూరు మండలం గుమ్మల దిబ్బ, దామరమడుగుతోపాటు పొదలకూరు మండలం చాటగొట్ల ప్రాంతాల్లో పర్యటించారు. రాపిడ్ బృందాలతో కలిసి బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లోని కోళ్ల ఫారాలు, మాంసం విక్రయ దుకాణాలను మూసి వేయించారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా 344 కోళ్లను చంపి, గుడ్లను పగలగొట్టారు. మూడు రోజులపాటు దుకాణాలు తెరవకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల్లోకి కోళ్లు తరలించకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పొదలకూరు మండలం లోని 24 పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లడం, పరిశరాలు పరిశుభ్రంగా ఉంచే లా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారు.

● **మాంసాహార ప్రియులూ తస్మాత్ జాగ్రత్త!**

ఆత్మకూరు : బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న క్రమంలో మాంసాహార ప్రియులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు సైతం చికెన్ విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అయితే, నగరం, పట్టణాలు, మండల కేంద్రాల్లో రోజు వందల కేజీల మటన్, చికెన్ అమ్మకాలు విస్తృతంగా జరుగుతున్నాయి. పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకర మేకలు, మేకపోతులు, గొర్రెలు, పొట్టేళ్లు, కోళ్లను వధించాల్సి ఉంటుంది. వాటిని వధించే ముందే వైద్యాధికారులు పరిశీలించి అవి ఆరోగ్యంగానే ఉన్నాయని ధ్రువీకరించాల్సి ఉంటుంది. మాంసం అమ్మకాలు కూడా పరిశుభ్ర వాతావరణంలోనే కొనసాగాలి. లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అయితే, క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఫలితంగా రోగాల పాలవుతున్నారు. ఆత్మకూరులో నడిరోడ్డుపైనే చికెన్ విక్రయాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాగే మాంసం విక్రయాల్లో తూకాలు, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ప్రమాణాల మేర మాంసం విక్రయాలు జరిగేలా అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.



నెల్లూరు నగరంలోని ఓ దుకాణంలో మాంసాన్ని ఫినాయిల్‌తో నిర్వీర్యం చేస్తున్న అధికారులు

నెల్లూరులో చికెన్ దుకాణాలు మూసేయండి

నెల్లూరు(సిటీ) : బర్డ్‌ఫ్లూ కారణంగా నెల్లూరు నగరంలో చికెన్ దుకాణాలు వెంటనే మూసివేయాలని ఎంహెచ్‌వో వెంకటరమణయ్య వ్యాపారులకు సూచించారు. శనివారం వెంకటేశ్వరపురం, ప్రధాన చేపలమార్కెట్, పొదలకూరురోడ్డు తదితర ప్రాంతాలలోని చికెన్ దుకాణాల్లో మాంసాన్ని ఫినాయిల్‌తో నిర్వీర్యం చేశారు. అనంతరం ఎంహెచ్‌వో మాట్లాడుతూ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు చికెన్ షాపులు తెరవవద్దని స్పష్టం చేశారు. ఇందుకు భిన్నంగా ఎవరైనా వ్యవహరిస్తే వారి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం నుంచి వరుసగా మూడు రోజు పాటు సచివాలయాల వారీగా ఆకస్మిక తనిఖీలు ఉంటాయని చెప్పారు.



విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడేది పదోతరగతిలోనే. అందుకే అటు విద్యార్థుల్లోనూ, ఇటు తల్లిదండ్రుల్లోనే ఆందోళన ఉంటుంది. ఈ గండం గట్టెక్కితే చాలన్న భావనతో విద్యార్థులు సాధన చేస్తుంటారు. ఇదే సమయంలో వారిని పరీక్షలకు సన్నద్ధం చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉంది. మార్చి 18 నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అంటే 29 రోజులు మాత్రమే గడువు ఉండగా విద్యాశాఖ నిర్లిప్త ధోరణి, నూతన డీఈఓకు జిల్లాపై అవగాహన లేకపోవడం, విద్యాశాఖ సిబ్బంది ఇష్టారాజ్యం వెరసి విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంది.

పదిలమేనా!?

టెన్త్ పరీక్షలకు ఇక 29 రోజులే.. ● ముంచుకొస్తున్న గడువు ● కనిపించని ప్రణాళికలు
తూతూమంత్రంగా తరగతులు ● వేధిస్తున్న టీచర్ల కొరత ● పట్టించుకోని విద్యాశాఖ

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 17 : జిల్లాలో ఏ ఈఏడాది పదోతరగతిలో మనం పదిలిమేనా అన్న సందేహాలను విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పాఠశాలల్లో జరిగిన విద్యాబోధన, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందచేసిన తీరు, వసతుల కల్పన తదితర అంశాలు ఈ ప్రశ్నలకు తావిస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు గడువు సమీపిస్తున్నా నేటికీ విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఉపాధ్యాయుల ఆందోళనలు, సబ్జెక్ట్ టీచర్ల కొరత, కార్యాలయాల్లో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడం, విద్యార్థులకు కనీసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠ్యపుస్తకాలను సైతం ప్రభుత్వం అరకొరగా సరఫరా చేసింది. గ్రామీణ విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాలు బోధించేందుకు టీచర్లకు లేక వెనుకబడి ఉన్నారు.

జిల్లాలో పదోతరగతి విద్యార్థులు..

యాజమాన్యం	రెగ్యులర్	ప్రైవేట్	మొత్తం
ఏపీ మోడల్‌స్కూల్స్	703	73	776
ఏపీఆర్ఈఐ సొసైటీస్కూల్స్	379	11	390
ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ స్కూల్స్	633	27	660
సెంట్రల్ స్కూల్స్	18	1	19
కేజీబీవీ స్కూల్స్	443	71	514
ఎంపీపీ-జడ్పీ స్కూల్స్	10,458	2883	13341
మునిసిపాలిటీ స్కూల్స్	1884	680	2564
ప్రైవేట్ ఎయిడెడ్	342	246	588
ప్రైవేట్ ఎయిడెడ్ ఓరియంటల్	26	7	33
ప్రైవేట్ అన్‌ఎయిడెడ్	11946	288	12234
ప్రభుత్వ పాఠశాలలు	961	355	1316
ఆశ్రమ పాఠశాలలు	63	3	66
మొత్తం	28,114	4,719	32,833

● **నామమాత్రంగా ప్రత్యేక తరగతులు...**

పదోతరగతి విద్యార్థులకు ఉదయం పాఠశాల సమయానికి ముందు, సాయంత్రం పాఠశాల ముగిసిన తరువాత ప్రతిరోజూ ఓ సబ్జెక్ట్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. కానీ ఈ ఏడాది ఎక్కడా అలాంటి చర్యలు చేపట్టలేదు. పలు సమావేశాల్లో మాత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అవేమీ లేదన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో మాత్రం ఆయా ప్రధానోపాధ్యాయులే చొరవ తీసుకుని సొంత ఖర్చులతో ప్రత్యేక తరగతులు నిర్వహించుకుంటున్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, జిల్లాపై అవగాహన లేకపోవడం, పరిపాలనా పరమైన ఇబ్బందులు ఉండటం, కార్యాలయ సిబ్బంది సహకరించకపోవడం తదితర కారణాలతో జిల్లా విద్యాశాఖాధికారి అసంతృప్తిగానే విధులు నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు చెపుతున్నాయి. గతంలో విద్యార్థులను మూడు విభాగాలుగా విభజించి వెనుకబడిన విద్యార్థులను కొంతమంది ఉపాధ్యాయులు దత్తత తీసుకుని ప్రత్యేకంగా శిక్షణ అందించే అంశాన్ని సైతం అధికార యంత్రాంగం పక్కన పెట్టింది. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి చేతులు దులుపుకోవడంతోనే జిల్లాలో ఈ ఏడాది పదోతరగతి విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి రామారావును సంప్రదించగా గత రెండు రోజులుగా అందుబాటులో లేరని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన సంబంధిత అధికారుల, ప్రజా ప్రతినిధుల సేవల్లో ఉన్నారని కార్యాలయ సిబ్బంది చెప్పడం గమనార్హం.

175 మంది హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు (విద్య) : విధుల్లో అలసత్వం ప్రదర్శించారన్న కారణంతో జిల్లాలో 175 మంది ప్రధానోపాధ్యాయులకు డీఈవో రామారావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజూ 10.30 గంటల లోపు యాప్ ద్వారా హాజరు వేయాలి. అయితే శుక్రవారం 3,300 మంది విద్యార్థుల హాజరు నమోదు చేయకపోవడంతో డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత హెచ్‌ఎంలకు నోటీసులు జారీ చేసి వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

గ్యాస్ సిలిండర్ డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు

నెల్లూరు(హరనాథపురం) : గ్యాస్ సిలిండర్ల డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేస్తే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకొంటామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డి.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు చార్జీలు చెల్లించాలని వినియోగదారులపై ఒత్తిడి చేస్తే వినియోగదారులు తనకు లేదా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ జిల్లాస్థాయి అధికారులకు తెలియ చేయాలని కోరారు. 18002333555 టోల్ ఫ్రీ నెంబరుకు కూడా ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు.

మహీధరరెడ్డి

పయనమెటు ?

కందుకూరులో ఏ నోట విన్నా ఇదే మాట
వైసీపీ ఇన్చార్జిగా అరవింద నియామకంపై ఎమ్మెల్యే అనుచరుల్లో ఆగ్రహం

కందుకూరు, ఫిబ్రవరి 17: కందుకూరు ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత మానుగుంట మహీధరరెడ్డి పయనమెటు? నియోజకవర్గంలో ఏ నోట విన్నా ఇదే మాట వినిపిస్తోంది. వైసీపీలోనే టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా మహీధర రెడ్డి పని చేస్తారా!? లేదా మరేదైనా పార్టీ లో చేరుతారా లేక ఈసారి పోటీకి దూరంగా ఉంటారా!? అన్న చర్చ నడుస్తోంది. వారం పది రోజుల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నా ప్రస్తుతం ఎవరి అంచనాలతో వారు విశ్లేషణలు చేస్తుండటం విశేషం. నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా కటారి అరవింద యాదవ్ ను నియమించిన జగన్ రానున్న ఎన్నికల్లో మహీధర రెడ్డికి టిక్కెట్ లేదన్న స్పష్టమైన సంకేతాలు ఇచ్చేయటంతో ఆయన రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతుందన్నది చర్చనీయాంశమైంది. శుక్రవారం రాత్రి ఇన్చార్జి నియామకాన్ని వైసీపీ అధిష్ఠానం ప్రకటించగా శనివారం ఉదయం నుంచి నియోజకవర్గం నలుమూలల నుంచి మహీధరరెడ్డి అనుచరులు కందుకూరుకు తరలివచ్చి ఆయనకు సంఘీభావం ప్రకటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కోలాహలం నెలకొనగా వచ్చిన వారంతా ఆయన్ను కలిసి 'మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మేమంతా మీవెంటే నడుస్తాం'అని తేల్చి చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అనవసరంగా తిట్టేది లేదన్నందుకే మనకు ఈ శిక్ష అని పలువురు ఆగ్రహం తో మాట్లాడారు. వైసీపీ అభ్యర్థి ఓటమే లక్ష్యంగా స్వతంత్రం అభ్యర్థిగానైనా బరిలో నిలిచి సత్తా చాటాలని ఈ సందర్భంగా పలువురు సూచించటం విశేషం. అయితే, వచ్చిన అనుచరులతో ఇప్పుడు తారుమారైంది ఏమీలేదు. ఇన్చార్జినే కదా ప్రకటించారు. నామినేషన్లు పూర్తయ్యాక కూడా అభ్యర్థులు మారే అవకాశాలు ఉంటాయి. మీరు ఓటర్ల జాబితాలు పరిశీలన, గ్రామాలలో మన వారిని సమన్వయం చేసే పనిలో ఉండండని ఎమ్మెల్యే సూచించటం విశేషం.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

ఇచ్చిన మాట నిలబెట్టుకోండి!

● రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీఎన్జీఓల విజ్ఞప్తి
● నెల్లూరులో ఉద్యోగుల భారీ ర్యాలీ

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 17 : ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఏపీఎన్జీఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ.శివారెడ్డి కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం నగరంలోని బోసుబొమ్మ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఉద్యోగులుగా తమకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం దగ్గర ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ డబ్బులు విడుదల చేయాలని కోరారు. ఈ సభలో ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు, కోశాధికారి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడు ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ ఏపీటీఎస్ఏ నాయకులు కిరణ్‌కుమార్, దేవిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మొండివైఖరితోనే ఉద్యమ బాట : జేఏసీ



కావలి టౌన్ : ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కావలి టౌన్, ఫిబ్రవరి 17: ప్రభుత్వ మొండివైఖరితోనే ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారని జేఏసీ ఛైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో శీనానాయక్‌కు వినతిపత్రం అందించారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరికి ఉద్యోగులు విసిగిపోయి ఉద్యమ బాట పట్టారన్నారు. 30శాతం ఐఆర్ ఇవ్వాలని, డీఏ, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రావు, ఫ్యాప్టో మధు, దీక్షితులు, బ్రహ్మయ్య, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు రమణయ్య, ఆర్టీసీ ఎన్ఎంయు కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కందుకూరు తాలూకా యూనిట్ జేఏసీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల సాధనకై రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ ఛైర్మన్ బీ శైలజ, ప్రధాన కార్యదర్శి బల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, బషీరా, ట్రెజరర్ సుప్రియ పాల్గొన్నారు.

ఉదయగిరి : స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఐక్యత ఆధ్వర్యంలో ఉద్యమ శంఖారావం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఖాదర్‌బాషా, రియాజ్, నాయబ్, శ్రీనివాసులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చికెన్ స్టాల్స్ తనిఖీ



చికెన్ స్టాల్స్ తనిఖీ చేస్తున్న కమిషనర్ ఫజుల్లలా

ఆత్మకూరు, ఫిబ్రవరి 17 : జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతున్న నేపథ్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజుల్లలా సిబ్బందితో కలిసి చికెన్ స్టాల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చికెన్ స్టాల్స్ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ప్రజలు సైతం కొన్ని రోజులు చికెన్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ ఏఈ జూపల్లి ప్రసాద్, ఆర్ఐ షేక్ ఖాసీం, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన

ఉదయగిరి, ఫిబ్రవరి 17: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శనివారం నోడల్ అసిస్టెంట్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే కళాశాలల్లో ఓటు హక్కు కలిగిన వారికి ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



సురేంద్రరెడ్డిని సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

కావలి, ఫిబ్రవరి 17: వైసీపీ రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శిగా ఎంపికైన కాటా సురేంద్ర రెడ్డిని కావలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ తనను వైసీపీ రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కావలికి అదనపు జిల్లా కోర్టు మంజూరుకు, న్యాయవాదులకు ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం జయప్రకాష్, ఇన్‌చార్జి ప్రెసిడెంట్ రిషికుమార్ సభ్యులు పీ శ్రీనివాస మూర్తి, ఎస్‌వీ రాజేంద్రప్రసాద్, శేషప్రసాద్, సాయిప్రసాద్, బీ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

కందుకూరు, ఫిబ్రవరి 17: స్థానిక సబ్ కోర్టు ఆవరణలో మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయ్‌బాబు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో, సివిల్, వివాహ సంబంధ కేసులు, కుటుంబ వివాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కేసులతో పాటు రాజీ చేయదగిన అన్ని క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించటం జరుగుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

లింగసముద్రం, ఫిబ్రవరి 17: మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని వీఆర్ కోట, అంగిరేకులపాడు, అన్నెబోయిన పల్లి, మొగిలిచెర్ల గ్రామాల సమీపంలోని మన్నేరు నుంచి, పెదపవని సమీపంలోని ఉప్పుటేరు నుంచి రేయింబవళ్లు ఇసుక అక్రమంగా తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా వీఆర్ కోట గ్రామ సమీపంలోని మన్నేరు నుంచి కందుకూరుకు యధేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. కాగా, ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల వేగానికి వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. అలాగే అన్నెబోయిన పల్లి నుంచి లింగసముద్రంకు అర్ధరాత్రి నుంచి ఇసుక తరలిస్తున్నారు. ఇక పెదపవని నుంచి ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాలతో పాటు కావలికి ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మన్నేరు, ఉప్పుటేరుల నుంచి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిరిపురం, చలంచర్ల రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కావలి రూరల్, ఫిబ్రవరి 17: కావలి మండలం సిరిపురం, చలంచర్ల రోడ్ల నిర్మాణాలకు శనివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కంపూడి రమేష్‌బాబు, ఎంపీపీ ఆలూరి కొండమ్మ, ఏఎంసీ ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, వైసీపీ నాయకులు నాయుడు రాంప్రసాద్, గోపాల క్రిష్ణయ్య, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, నాగన్నగారి శ్రీను, ఇరువూరి శ్రీహరినాయుడు, కమతం బలరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నుడికి ప్రత్యేక పూజలు



ఊంజల సేవలో శ్రీనివాసుడు

బిట్రగుంట, ఫిబ్రవరి 17: బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో కొలువై ఉన్న ప్రసన్న వేంకటేశ్వరస్వామికి అర్చకులు సత్యనారాయణాచార్యులు, లక్ష్మీ నరసింహాచార్యులు, కల్యాణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలుకు చెందిన వేమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కావలికి చెందిన చిన్నపురెడ్డి భువనేశ్వర్‌రెడ్డి, సిద్ధ నారాయణరెడ్డి అన్నసంతర్పణ ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాధాకృష్ణ, పాలక మండలి ఛైర్మన్ శ్రీరామ్‌మాల్యాద్రి మాట్లాడుతూ ప్రవాస భారతీయులు బచ్చు వెంకటకృష్ణయ్య, సంధ్య దంపతులు డాక్టర్ అమరా బచ్చు ట్రస్ట్ ద్వారా నిర్మించిన అన్నదాన, కార్యాలయ భవనాల ప్రారంభోత్సవం సోమవారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఓబుల్‌రెడ్డి, తులసిరామ్, మాల్యాద్రి, విశ్రాంత ఇంజనీరు గోపికృష్ణ, భక్తులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 6,47,178

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 17: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుండి రూ. 6,47,178 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోతరం టిక్కెట్ల ద్వారా రూ. 5,600, కుంకుమార్చన ద్వారా రూ. 21,280, వివాహముల ద్వారా రూ. 6 వేలు, తలనీలాలు ద్వారా రూ. 25,425, వాహనపూజలు ద్వారా రూ. 4,140, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 1,48,300, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 8,80, రూముఅద్దెలు ద్వారా రూ. 32,170, కవర్లు ద్వారా రూ. 5,100, లడ్డుప్రసాదం ద్వారా రూ. 1,85,015, అన్నదానం ద్వారా రూ. 2,09,668, విరాళముల ద్వారా రూ. 3,600 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలియజేశారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన అవసరం : ఎంవీఐ



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఎంవీఐ

కావలి రూరల్, ఫిబ్రవరి 17: రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన అవసరం అని మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ సుందరరావు పేర్కొన్నారు. కావలి పట్టణ శాంతినగర్‌లోని శ్రీచైతన్య సీబీఎస్ఈ క్యాంపస్‌లో శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనతో పాటు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సుందరరావు, అసిస్టెంట్ ఎంవీఐ కరుణాకర్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని కాపాడే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ శైలేష్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లూమాక్స్ కంపెనీకి 'ప్రకాశం' విద్యార్థుల ఎంపిక

కందుకూరు, ఫిబ్రవరి 17: చెన్నైలోని శ్రీ పెరంబూర్ పారిశ్రామిక కేంద్రంలో ఉన్న ఎస్ఎల్ లూమాక్స్ ఆటోమొబైల్ కంపెనీకి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 50 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కె విజయ్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, మెకానికల్ బ్రాంచిలకు చెందిన 62మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా వారిలో 50మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నట్లు కంపెనీ ప్రతినిధులు మెయిల్ ద్వారా సమాచారం అందించారని తెలిపారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం నెలకొన్న తరుణంలో ఒకే కంపెనీకి 50మంది ఎంపికవటం హర్షణీయమని, ఇందుకోసం కృషిచేసిన టెక్నికల్ డైరెక్టర్ విజయ్‌శ్రీనివాస్, అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.

అరాకొరా రేషన్ మాకొద్దు

● కొత్తూరు గ్రామస్థుల నిరసన



ఎండీయు వాహనాన్ని అడ్డుకున్న గ్రామస్థులు

బిట్రగుంట, ఫిబ్రవరి 17: నెలలో సగం రోజులు అయిపోయాక అరాకొరా రేషన్ సరుకులు మాకు అక్కరలేదని ఎంపీటీసీ ఏకే సుందర్ రాజ్, కొత్తూరు గ్రామస్థులు శనివారం ఎండీయు వాహనాన్ని అడ్డుకున్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలోని రేషన్ షాపు నెంబరు-8 నిర్వాహకుడు గత 6 నెలలుగా రేషన్ షాపులో సరుకులు సక్రమంగా ఇవ్వడం లేదని, ఈ విషయం మండల, జిల్లా అధికారుల దృష్టికి తీసుకు పోయినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో డీఎంవో వాహనాన్ని అడ్డుకున్నామన్నారు. అంతేకాకుండా అన్ని రేషన్‌షాపులలో చక్కెర, కందిపప్పు తదితర వస్తువులు ఇస్తుంటే కొత్తూరులో కేవలం బియ్యం కొందరికి మాత్రమే అందచేస్తున్నారని ఆవేదన చెందారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి రేషన్ షాపు డీలరును తొలగించాలని గ్రామస్థులు కోరారు.

టుబాకో బోర్డు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల నియామకంపై హర్షం

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 17 : టుబాకో బోర్డు ఛైర్మన్‌గా శింగమనేనిపల్లె గ్రామానికి చెందిన చిడిపోతు యశ్వంత్‌కుమార్, వైస్ ఛైర్మన్‌గా వలేటివారిపాలెం గ్రామానికి చెందిన గుత్తా వాసుబాబు నియామకంపై మండల తెలుగురైతు నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహంతో పాటు రెండు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పనకు కృషి చేయాలని లక్ష్మీనరసింహం కోరారు.

పాసు పుస్తకాలు ఇచ్చి భూములు చూపించండి

● తహసీల్దారు కార్యాలయం ఎదుట దళితుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

అల్లూరు, ఫిబ్రవరి 17: రీసర్వే ప్రక్రియ తరువాత తమ పేర్లతో మంజూరైన పాసు పుస్తకాలు ఇవ్వాలని, భూములు చూపించాలని అల్లూరు దళితులు శనివారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమకు నార్తుఆములూరు రెవెన్యూ పరిధిలో భూములు కేటాయించి పట్టాలు మంజూరు చేశారన్నారు. కొంతమంది లీజుకు అని చెప్పి తమను మోసంచేసి భూములు తీసుకొని లీజు అగ్రిమెంట్లు రాయించుకొని ఇతరులకు విక్రయించి అక్రమంగా గ్రావెల్‌ను తవ్వుకొని సొమ్ము చేసుకున్నారని వాపోయారు. తమ పేర్లపై వచ్చిన పాసు పుస్తకాలు, భూములు తమకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు దుర్గేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసలి నరేంద్రు, గాలి రాజా, పాలెపు జయరాం, దానం మాల్యాద్రి, దర్శిగుంట వాసు, కర్రా మల్లికార్జున్. ఎల్లు ఏసురత్నం, దానం బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నా పొలం నా పేరు మీద ఉండేలా చేయండి

● తహసీల్దారుకు దివ్యాంగుడి వినతి



కేతు రమణయ్య

చేజర్ల, ఫిబ్రవరి 17: గత 30 సంవత్సరాల నుండి తాను పొలం సాగు చేసుకుంటున్నా తన పేరుమీద లేదని, స్పందన కార్యక్రమంలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకపోయిందని చేజర్ల మండలం మాముడూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు కేతు రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మాముడూరు గ్రామంలో సర్వే నెంబరు 364-20,21లోని సిజెఎఫ్‌లో ఎ1-93 సెంట్లు భూమిని సాగు చేసుకుంటున్నానని, ఈ భూమి కోసం శనివారం కూడా చేజర్ల తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేసినట్లు రమణయ్య తెలిపాడు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వికలాంగుడైన తనకు న్యాయం చేయాలని కోరాడు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

అనివేటి మండపం నిర్మాణానికి విరాళం

కందుకూరు, ఫిబ్రవరి 17: కందుకూరు గ్రామదేవత అంకమ్మ అనివేటి మండపం నిర్మాణం కోసం గంగవరపు వెంకటేశ్వర్లు, నాగమణి దంపతులు శనివారం రూ. 25011 విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. కార్యక్రమంలో గంగవరపు పవన్‌కుమార్, అర్చన దంపతులు, గంగవరపు అనిల్‌కుమార్, శ్రీలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.



బస్సు వద్ద ప్రయాణికుల రద్దీ

సీఎం సభకు బస్సులు
ప్రయాణికుల అవస్థలు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 17: అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఆదివారం జరగనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభకు శనివారం జిల్లాలోని పలు ఆర్టీసీ డిపోల నుంచి బస్సులు తరలివెళ్లడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉదయగిరి డిపోలో 65 బస్సులు ఉండగా 25 బస్సులను సిద్ధం సభకు తరలించారు. ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో నెల్లూరు, ఇతర ప్రాంతాలకు బస్సులు గంటల తరబడి రాకపోవడంతో ప్రయాణికులు వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. అరకొరగా వచ్చిన బస్సుల వద్ద ప్రయాణికుల రద్దీ నెలకొంది. బస్సులను రాజకీయ సభలకు పంపడం, తమను ఇబ్బందులకు గురి చేయడంపై పలువురు ప్రయాణికులు ప్రభుత్వంపై బహిరంగ విమర్శలు చేశారు.

బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

కావలి టౌన్, ఫిబ్రవరి 17: నెల్లూరు వీఆర్సీ మైదానంలో ఈనెల 22వ తేదీన జరగనున్న బీజేపీ బహిరంగ సభ, 23నుంచి జరగనున్న ప్రజాపోరు కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు జీ భరత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఓ హోటల్ సమావేశ మందిరంలో నియోజకవర్గ కన్వీనర్ సీవీసీ సత్యం, ప్రజాపోరు జిల్లా కోకన్వీనర్ బెల్లంకొండ కిషోర్ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు వింతా రంగారెడ్డి పాల్గొని పై కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన అంశాలపై కార్యాచరణ రూపొందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నవీన్, మందా కిరణ్ పాల్గొన్నారు.

సారికాదేవి అలంకారంలో శ్యామలాదేవి

వింజమూరు, ఫిబ్రవరి 17 : వింజమూరులోని ప్రసన్నరెడ్డినగర్‌లో ఉన్న శ్రీహరిపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్యామలాదేవి అమ్మవారు శుక్రవారం దేవి నవరాత్రులలో భాగంగా సారికా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. సారిక శ్యామల కళలు, సంగీతంద నృత్యం భక్తులకు కనువిందు చేశాయని ఆలయ ప్రధాన అర్చకులు సాయి స్వామి తెలిపారు. కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

సులభరీతిలో విద్యాబోధన చేయాలి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 17: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సులభరీతిలో విద్యాబోధన చేయాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని గుడినరవ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలన్నారు.

ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 17: దశాబ్దాల తరబడి అసంపూర్తిగా ఉన్న ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్‌రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజలు శనివారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్తి రోడ్డుపై కొండకింద గ్రామాలకు చెందిన సుమారు 15 వేల మంది రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. స్పందించిన ఆయన తక్షణమే అటవీ, రెవెన్యూ ఉన్నతాధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అనంతసాగరం, ఫిబ్రవరి 17: మండలంలోని ఇస్కపల్లి, రేవూరులో శనివారం విజయీభవయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి పలు సమస్యలు తెలుపగా పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.

మద్యం సీసాల స్వాధీనం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఫిబ్రవరి 17: మండలంలోని నందిపాడు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణంపై శుక్రవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ ఉమాశంకర్ శనివారం తెలిపారు. ఈ దాడుల్లో 12 మద్యం సీసాలతో పాటు నిర్వాహకుడు బత్తుల వెంగయ్యను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఫిబ్రవరి 17: అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీకి రూ.30 వేలు జరిమానా విధించినట్లు ఉదయగిరి సెబ్ సీఐ ఆర్‌వీ రమణమ్మ తెలిపారు. శనివారం దుత్తలూరులోని 565 జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో సంగం నుంచి దర్శికి ఇసుకతో వెళ్తున్న లారీ 15 టన్నులు అధికంగా తీసుకెళ్లడాన్ని గుర్తించామని, దీంతో జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ మురళీకృష్ణ, కానిస్టేబుళ్లు జయచంద్రయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'కావ్య'కు మద్దతు

కావలి, ఫిబ్రవరి 17: కావలి టీడీపీ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డికి పీపీటీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏటీఎం సంస్థల అధినేత జీడీడీ దివాకర్ తన మద్దతు తెలిపి బంపర్ మెజా ర్టీతో గెలిపిస్తానని తెలిపారు. ఈమేరకు శనివారం తొలుత క్రిష్ణారెడ్డి తన అనుచరులతో దివాకర్ ఇంటికి వెళ్లి ఆయ నను మర్యాదపూర్వకంగా కలిశారు. తదుపరి దివాకర్ తన అనుచరులతో కావ్య ఇంటికి వెళ్లి తన మద్దతు తెలిపి క్రిష్ణారెడ్డి ఎంపికలో చంద్రబాబు నాయుడు సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. కావలిని అభివృద్ధి చేయగల నాయకుడు క్రిష్ణారెడ్డి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కే మూర్తిబాబు, జేఎం ఫ్రాంక్లిన్, పాస్టర్స్ ప్రెసిడెంట్ ఏసుబాబు, కన్వీనర్ థామస్, ఒంగోలు జగన్ డేవిడ్‌సన్, జయపాల్, అడ్వకేట్ శివప్రసాద్ పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవటం పిరికిపంద చర్య : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

కావలి, ఫిబ్రవరి 17: రాజధాని ఫైల్స్ సినిమా అడ్డుకోవటం పిరికిపంద చర్య అని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావులు మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శిస్తే జగన్‌ను ప్రజలు ఎక్కడ ఛీకొడతారోనని తాడేపల్లి ప్యాలెస్ వణికి పోతోందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికలలో జగన్‌రెడ్డి ఓడిపోవటం ఖాయమని, టీడీపీ-జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి : ఇంటూరి

కందుకూరు, ఫిబ్రవరి 17: ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలంతా సంసిద్ధంగా ఉండాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని బలిజపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. పార్టీలోకి కొత్తగా చేరికలను ప్రోత్సహించేలా నేతలంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నార్నె రోశయ్య, తోకల మధుబాబు, ఏకాంబరం వెంకటరావు, ఏకాంబరం నాగేశ్వరరావు, తోకల రామచంద్రయ్య, దార్ల శ్రీను, సాధు వేణు, ఎన్వీ సుబ్బారావు, పొడపాటి మహేష్, రావుల రవి, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో జనసేన - టీడీపీ విజయం తథ్యం : అళహరి

● నేడు జనసేన పార్టీ కార్యాలయ భవనం ప్రారంభం

కావలి టౌన్, ఫిబ్రవరి 17: రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ విజయం తథ్యమని, వైసీపీని ఇంటికి పంపడం ఖాయమని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం జనసేన నియోజకవర్గ పార్టీ కార్యాలయం కోసం తుమ్మలపెంట రోడ్డు వద్ద నిర్మించిన నూతన భవనం ప్రారంభోత్సవం జరగనుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆరం ఖాన్, రాష్ట్ర నాయకులు వేములపాటి జనార్దన్, జాని మాస్టర్, జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటలకు జెండాచెట్టు వద్దనుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు.

వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శిగా షౌకత్ అలీ

ఏఎస్‌పేట, ఫిబ్రవరి 17: అనుమసముద్రం గ్రామానికి చెందిన షేక్ షౌకత్ అలీ వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పని చేసినందుకు తగిన గుర్తింపు లభించిందని, మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం ఇచ్చిన సీఎం జగన్‌కు, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డెర పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా బాలకోటేశ్వరరావు నియామకం



బాలకోటేశ్వరరావును అభినందిస్తున్న దేవెళ్ళ వెంకట్

కావలిటౌన్, ఫిబ్రవరి 17: వడ్డెర పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా కావలి మండల రుద్రకోటకు చెందిన వల్లెపు బాలకోటేశ్వరావు నియమితులయ్యారు. గుంటూరు అరండల్ పేటలోని సమితి హాల్‌లో జరిగిన రాష్ట్ర బీసీ వడ్డెర పరిరక్షణ సమితి సమావేశంలో రాష్ట్ర వడ్డెర పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవెళ్ళ వెంకట్ జిల్లా నూతన అధ్యక్షుడిగా బాలకోటేశ్వరరావును నియమించారు. బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈనెల 25న గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో జరగనున్న వడ్డెర యువగర్జనకు వడ్డెర యువత, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని బాలకోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

రైతు సంక్షేమానికి టీడీపీ తొలి ప్రాధాన్యత



కలిగిరి: బొల్లినేనితో యువకులు

కలిగిరి, ఫిబ్రవరి 17: వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్లలో రాష్ట్రంలో రైతన్న కడుపునిండా పట్టెడన్నం తిన్నదే లేదని, తెలుగుదేశం పార్టీ మాత్రమే రైతు సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే, ఉదయగిరి నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇన్‌చార్జి బొల్లినేని వెంక టరామారావు పేర్కొన్నారు. మండలం లోని నాగసముద్రం పంచాయతీ లో శనివారం జరిగిన ప్రజాదీవెన యాత్ర లో బొల్లినేని మాట్లాడుతూ ప్రజా స్పందన చూస్తుంటే టీడీపీ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సోమశిల ఉత్తర కాలువపై బ్రిడ్జి నిర్మించి పంచాయతీవాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా యువకులు బొల్లినేని వెంట నడిచి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బిజ్జం కృష్ణారెడ్డి, యర్రగుంట రమణారెడ్డి, అంబటి శంకరయ్య, నరసాల మాల్యాద్రి, కాకు మహేష్, ఊసా మాల్యాద్రి, కల్లూరి చంద్రమౌళి, స్వర్ణ కొండయ్య, బొగ్గవరపు వేణు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నీరిచ్చి ఆదుకోవాలి

కొండాపురం : రాళ్లపాడు ఆయకట్టు రైతులకు ఒక్క తడి నీరిచ్చి ఆదుకోవాలని ఉదయగిరి మాజీ ఎమ్మె ల్యే బొల్లినేని వెంకటరామారావు డిమాండ్ చేశారు. మండలంలోని సాయిపేట పంచాయతీలో మెట్టపైర్లు సాగుచేసిన రైతులు నీటి కోసం నానా తంటాలు పడుతుండడంతో స్పందించిన బొల్లినేని శనివారం గ్రామంలో సాగుచేసిన పొగాకు, మిరప, పత్తి పైర్లను టీడీపీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను నిర్లక్ష్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే స్పందించి నీటిని విడుదలచేయించి ఆదుకోవాలని వైసీపీ ప్రభుత్వాన్ని కోరారు. అంతకుముందు గ్రామ టీడీపీ నాయకుడు ఘంటా వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఆయన వెంట కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, రైతు కార్యదర్శి పీ రమేష్, కుంకు మోహనరావు, వల్లూరు వెంకటేశ్వర్లు, చాగంటి క్రిష్ణ, నర్రా శివన్నారాయణ, బొల్లినేని వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.